# శుభోదయం!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 225, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) సోమవారం - 28 - అక్టోబర్ - 2024


## భారత్‌లో బెస్ట్ బ్యాంక్‌గా ఎస్‌బీఐ




ప్రభుత్వ రంగ బ్యాంక్ 'ఎస్‌బీఐ' 'భారతదేశంలో అత్యుత్తమ బ్యాంక్'గా గుర్తింపు పొందింది. అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ 'బెస్ట్ బ్యాంక్ ఇన్ ఇండియా'గా ఎంపిక చేసింది. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్, ప్రపంచ బ్యాంక్ సమావేశంలో భాగంగా.. వాషింగ్టన్ డీసీలో జరిగిన 31వ యానివెర్సరీ బెస్ట్ బ్యాంక్ అవార్డ్స్ ప్రధానోత్సవం జరిగింది. ఈ సమావేశంలో మిగతా 2లో..

## దేశానికి తొలి 'మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్' కిరీటం..




న్యూఢిల్లీ : పంజాబ్‌కు చెందిన 20 ఏళ్ల రేచల్ గుప్తా ప్రతిష్ఠాత్మక 'మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2024' కిరీటాన్ని అందు కున్నారు. బ్యాంకాక్‌లో జరి గిన ఈ పోటీల్లో 70 దేశాలకు చెందిన సుందరాంగులు పాల్గొ న్నారు. వారందరినీ వెనక్కి నెట్టి రేచల్ టైటిల్ సాధించారు. ఈ విజయంతో రేచల్ 'గ్రాండ్ పీజెంట్ చాయిస్' మిగతా 2లో..

## ముంపు నుంచి బెంగళూరును కాపాడేందుకు కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం




ఇటీవల కురిసిన భారీ వర్షానికి కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న భవనం

8 మంది కార్మికుల మృతి.. పలువురికి గాయాలు

అనధికారిక, నాసిరకం నిర్మాణాలను కూల్చేయాలని ప్రభుత్వ నిర్ణయం

ఇందుకోసం ప్రత్యేక డ్రైట్కవ్ చేపడుతున్నట్టు చెప్పిన డిప్యూటీ సీఎం డీకే శివకుమార్

## జగన్ కుటుంబంలో ఫ్యామిలీ డ్రామా నడుస్తోంది: పట్టాభి




రచ్చకెక్కిన జగన్-షర్మిల ఆస్తుల వ్యవహారం

వాళ్ల ఆస్తులతో చంద్రబాబుకు ఏం సంబంధం అన్న పట్టాభి

చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ చేసుకున్నారా అంటూ ఆగ్రహం

# యానిమేషన్ రంగంలో దూసుకుపోతున్న భారత్






ప్రతిసారిలాగే ఈ కార్యక్రమంలోనూ తన అభిప్రాయాలను అందరితో పంచుకున్నారు

ప్రధాని మోదీ తన ప్రసంగంలో 'భారతదేశం ప్రతి యుగంలో కొన్ని సవాళ్లను ఎదుర్కొన్నది

ఈ ఇద్దరు మహానుభావుల ముందున్న సవాళ్లు భిన్నమైనవి

'మేడ్ ఇన్ ఇండియా', 'మేడ్ బై ఇండియా' అనేవి యానిమేషన్ ప్రపంచంలో దూసుకుపోతున్నాయి

భారత్ నేడు ప్రపంచంలోనే మొబైల్ ఫోన్‌ల తయారీలో రెండవ అతిపెద్ద దేశంగా అవతరించింది

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ (ఆదివారం) మన్ కీ బాత్ కార్య క్రమంలో ప్రసం గించారు. ప్రతిసారిలాగే ఈ కార్య క్రమంలోనూ తన అభి ప్రాయాలను అందరితో పంచు కున్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంలోని 115వ ఎపిసోడ్ నేడు ప్రసారమయ్యింది. ప్రధాని మోదీ తన ప్రసంగంలో 'భారతదేశం ప్రతి యుగంలో కొన్ని సవాళ్లను ఎదుర్కొన్నదని చెబుతూ, నేటి మన్ కీ బాత్‌లో ధైర్యం, దూరదృష్టి కలిగిన ఇద్దరు గొప్ప హీరోల గురించి చర్చిస్తాను. సర్దార్ పటేల్ 150వ జయంతి అక్టోబర్ 31న జరగనుంది. బిర్సా ముండా 150వ జయంతి నవంబర్ 15న జరగనుంది. ఈ ఇద్దరు మహానుభావుల ముందున్న సవాళ్లు భిన్నమైనవి. అయినా వారి దృష్టి ఒక్కటే.. అదే దేశ సమైక్యత అని ప్రధాని పేర్కొన్నారు. నా జీవితంలో మరచిపోలేని క్షణాలు ఏవి అని మిగతా 2లో..

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో చెప్పండి ముందు




హైదరాబాద్ : ప్రజల ఆశలు, ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం హైదరాబాద్ లోని కవాడిగూడ డివిజన్ లోయర్ ట్యాంకుబండ్‌లో రూ.26 లక్షల వ్యయంతో దోబిఘాట్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేంద్ర మంత్రి భూమి పూజ చేశారు. అనం తరం ఆయన మాట్లడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పది నెలల పాలన చూశాక అన్ని వర్గాల ప్రజలు మోసపోయామని భావిస్తున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని మండిపడ్డారు.

## ఒకేసారి రెండు నగరాల మధ్య రెండు విమానాలు ప్రారంభించడం ఇదే తొలిసారి




- విశాఖ-విజయవాడ మధ్య రెండు విమాన సర్వీసులు ప్రారంభం
- రెండు నగరాల మధ్య కనెక్టివిటీ పెంచాలని విజ్ఞప్తులు వచ్చాయన్న రామ్మోహన్
- ప్రజల కోరిక మేరకు రెండు విమాన సర్వీసులు ప్రారంభించామని వెల్లడి

## రుషికొండ ప్యాలెస్ మీద కూటమి సూపర్ ప్లాన్




- ఎందుకంటే పర్యాటకుల కోసం దానిని రిసార్ట్స్ గా వాడుదామని అనుకుంటే అది అత్యధికంగా ఉంది.
- ప్రభుత్వ సమావేశాలకు వాడుకుందామా అంటే అది దానికి కూడా అనువుగా లేదు
- గతంలో అయితే దాదాపుగా ప్రతీ రోజూ షూటింగులు జరిగేవి
- ఏపీ ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ఏపీలో అభివృద్ధి చేయాలని అనుకుంటోంది
- అన్నీ అనుకూలిస్తే డిసెంబర్ లో ఈ భవనాలను వాడుకలోకి తీసుకుని వస్తాం

అమరావతి : విశాఖలో రుషికొండ మీద గత వైసీపీ ప్రభుత్వం దాదాపుగా అయిదారు వందల కోట్ల రూపాయలతో అత్యంత విలాసంగా నిర్మించిన ఒక ప్యాలెస్ ని ఏం చేయాలా అని టీడీపీ కూటమి ప్రభుత్వం తలలు బద్దలు కొట్టుకుంటున్న సంగతి తెలిసిందే. మిగతా 2లో..

## యాదవ సోదరులు కూడా ధర్మం వైపు నిలబడాలి'

### సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణ




- అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన్ను గెలిపించి ఉంటే మంత్రిని చేసేవాళ్లం
- హైదరాబాద్ నగరంలో యాదవ సోదరులు పశు సంపదను పెంచి పోషించారు
- హైదరాబాద్ నగర అభివృద్ధి లో యాదవ సోదరుల పాత్ర కీలకమైన
- ఏ శక్తులు అడ్డొచ్చినా నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్‌ది
- రాబోయే రోజుల్లో రాజకీయాల్లో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా

ఆనాడు మూసీ పరివాహక ప్రాంతాల్లో యాదవ సోదరులు పశుగ్రాసాన్ని పెంచుకునేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం మురికి కూపంగా మారిన మూసీ కి పునరుజ్జీవం కల్పిస్తామని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి యాదవ సోదరులు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్ : యాదవ సామాజికవర్గ నేతల కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక హామీ ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నగర అభివృద్ధి లో మిగతా 2లో..

## గత ప్రభుత్వం చేసినట్టు పంచాయతీ నిధులు పక్కదారి పట్టించవద్దు




- పంచాయతీల్లో అభివృద్ధి పనులపై అధికారుల తనిఖీలు
- సమీక్ష నిర్వహించిన పవన్ కల్యాణ్
- ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీపడొద్దని అధికారులకు నిర్దేశం
- ప్రతి దశలోనూ తనిఖీలు చేస్తుండాలని ఆదేశాలు

# యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఏపీలో పారిశ్రామిక పాలసీలు

- అభివృద్ధి వికేంద్రీకరణ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు
- డిసెంబర్ నుంచి అమరావతి పనులు... 5 బిలియన్ డాలర్లతో క్యాపిటల్ రీజియన్ అభివృద్ధి
- ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో యావియేషన్ వర్సిటీ, డాటా సెంటర్ ఏర్పాటు
- శాన్ ఫ్రాన్సిస్కోలో పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ రౌండ్ టేబుల్ సమావేశం



అమరావతి : అభివృద్ధి వికేంద్రీకరణ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. యువతకు రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పించాలన్న లక్ష్యానికి అను గుణంగా ఆరు పాలసీలను ఇటీవల ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రకటించారని ప్రస్తా వించారు. శాన్ ఫ్రాన్సిస్కోలోని మిగతా 2లో..

## ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించేలా ప్లాన్.. మహిళా సంఘాలకు డిప్యూటీ సీఎం భట్టి వరాల జల్లులు




- పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు
- రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉచిత బస్సు ప్రయాణం వినియోగిస్తున్నారు

హైదరాబాద్ : తెలంగాణ మహిళల ఆర్థికాభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, తెలంగాణ ఈ దేశానికి ఆదర్శంగా నిలబడాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ పరిధిలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్,

## జగన్ కుటుంబంలో ఫ్యామిలీ డ్రామా నడుస్తోంది: పట్టాభి

అమరావతి : జగన్-షర్మిల ఆస్తుల పంపకం వ్యవహారంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పందించారు. జగన్ కుటుంబంలో ఫ్యామిలీ డ్రామా నడుస్తోందని అన్నారు. తాడేపల్లి ఇంటికి ఊడిగం చేసే ముఠాగా సజ్జల, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి ఉన్నారని విమర్శించారు. తాడేపల్లి ఇంటి నుంచి ఆదేశాలు రాగానే చెప్పింది చెప్పినట్టు చేస్తారు అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు చేతిలో షర్మిల కీలుబొమ్మగా మారిందని ప్రచారం చేస్తున్నారని పట్టాభి మండిపడ్డారు. "జగన్ కు, తనకు మధ్య 2019లో ఒప్పందం కుదిరిందని షర్మిల చెబుతున్నారు. ఆస్తుల పంపకం విషయమై ఎంవోయూ జరిగిందని షర్మిల అంటున్నారు. కానీ జగన్ ఆ ఒప్పందానికి కట్టుబడకుండా తనపైనా, తల్లిపైనా కేసు పెట్టినట్టు ఆమె ఆరోపిస్తున్నారు. మరి, చంద్రబాబు సమక్షంలో జగన్, షర్మిల మధ్య ఎంవోయూ జరిగిందా? జగన్, షర్మిల కుటుంబ వ్యవహారాలో చంద్రబాబుకు ఏం సంబంధం? లేకపోతే, జగన్ తో చంద్రబాబే కోర్టులో పిటిషన్ వేయించారా? మీ నాయకుడు ఎవరికి చెప్పి కోర్టులో పిటిషన్ వేశారు? సొంత తల్లి, చెల్లిని కోర్టుకు ఈడ్చి రచ్చ చేసింది మీ నాయకుడే! పైగా... ఇది చాలా చిన్న విషయం... ఘర్ ఘర్ కీ కహానీ అని జగన్ చెప్పారు. మీరు చేసే తప్పుడు పనులను అందరికీ ఆపాదించే ప్రయత్నం చేయొద్దు" అంటూ పట్టాభి హితవు పలికారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో చెప్పండి ముందు

మొదటి పేజి తరువాయి

పెన్షన్లను రూ.4 వేలకు పెంచుతామని చెప్పి ఇంతవరకు పెంచలేదు. యువతకు నిరుద్యోగ భృతి గురించి ఇంకా సీఎం ఆలోచించడం లేదు. రైతుబంధు ఇవ్వడం లేదు. రైతుబంధు ఉందో, లేదో తెలియదని ఎద్దేవా చేశారు. అసలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో స్పష్టం చేయాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమాజంలో చేతివృత్తులు కనుమరుగవుతున్న నేపథ్యంలో వారికి ప్రధాని మోడీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న క్రమంలోనూ చేతివృత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటికి గ్రామాల్లో అనేక వర్గాల ప్రజలు ఒక కుటుంబంలా జీవనం కొనసాగిస్తున్నారని, చేతివృత్తులను ఆదుకోవడం కోసం ప్రధాని మోడీ ముద్ర యోజన, స్వనిధి, విశ్వకర్మ యోజన పేరుతో చేతివృత్తులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. విశ్వకర్మ యోజన కింద కేంద్రప్రభుత్వం కోట్లాది మంది ప్రజలకు నైపుణ్య శిక్షణ, పరికరాలు, ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. రానున్న రోజుల్లో వేలాది మందికి నైపుణ్య శిక్షణ, పరికరాలు అందించడంతోపాటు ఆర్థిక సాయం కూడా అందజేస్తామన్నారు.

## భారత్‌లో బెస్ట్ బ్యాంక్‌గా ఎస్‌బీఐ

మొదటి పేజి తరువాయి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్.. సీఎస్ సెట్టి ఈ అవార్డును స్వీకరించారు. 22,500 పైగా శాఖలు.. 62,000 కంటే ఎక్కువ ఏటీఎంలతో విస్తృత నెట్‌వర్క్ కలిగి ఉన్న ఎస్‌బీఐ.. యోనో డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా కూడా భారతీయ బ్యాంకింగ్ రంగంలో తన వృద్ధిని బలోపేతం చేస్తోంది. 2024-25 మొదటి త్రైమాసికంలో 63 శాతం సేవింగ్స్ ఖాతాలు డిజిటల్ విధానంలో ఓపెన్ అయ్యాయి. అంతే కాకుండా యోనో ద్వారా మొత్తం రూ. 1,399 కోట్ల వ్యక్తిగత రుణాల చెల్లింపులు జరిగినట్లు సమాచారం.

రతన్ టాటా కఠిన నిర్ణయం: వెలుగులోకి కీలక విషయాలు

భారతదేశంలో చాలామంది.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఎస్‌బీఐ బ్యాంకులో ఖాతాలో ఓపెన్ చేయడానికి లేదా లావాదేవీలను జరపడానికి ఆసక్తి చూపుతారు. ఎస్‌బీఐ కూడా ఎప్పటికప్పుడు ప్రజలకు చేరువవుతూనే ఉంది. ఇలా మొత్తం మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. భారతదేశంలో అత్యుత్తమ బ్యాంకుగా అవతరించింది. ఈ కొత్త అవార్డు సాధించినందుకు స్టమర్‌లకు, ఉద్యోగులకు, ఇతర వాటాదారులందరికీ ఎస్‌బీఐ ధన్యవాదాలు తెలిపింది.

## దేశానికి తొలి 'మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్' కిరీటం..

మొదటి పేజి తరువాయి

అవార్డును కూడా గెలుచుకుని మిస్ యూనివర్స్ 2000 లారా దత్తా సరసన చేరారు. ఈ విజయాన్ని రేచల్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసుకున్నారు. భారతదేశ చరిత్రలోనే తొలిసారి గోల్డెన్ క్రౌన్‌ను గెలుచుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టులో మిస్ గ్రాండ్ ఇండియా టైటిల్ గెలుచుకున్న రేచల్ మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ పోటీలకు అర్హత సాధించారు. రేచల్ 2022లో 'మిస్ సూపర్ టాలెంట్ ఆఫ్ ద వరల్డ్' టైటిల్ కూడా సాధించారు. ఇన్‌స్టాలో ఆమెకు మిలియన్ మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇప్పుడు మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2024 విజేతగా నిలిచిన ఆమె గ్లోబల్ అంబాసిడర్‌గా ప్రపంచ శాంతి, స్థిరత్వంపై ప్రచారం కల్పిస్తారు.

## ముంపు నుంచి బెంగళూరును కాపాడేందుకు కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ : ఇటీవల కురిసిన భారీ వర్షానికి బెంగళూరులోని హెన్నూరులో నిర్మాణంలో ఉన్న ఓ భవనం కూలి 8 మంది కూలీలు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అనధికారికంగా, నాసిరకంగా కట్టిన భవనాలను కూల్చివేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్టు తెలిపింది. విధాన సౌధలో ముఖ్యమంత్రి సిద్దరామయ్యతో కలిసి విలేకరులతో మాట్లాడిన డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ విషయాన్ని వెల్లడించారు. అనధికారిక భవనాలపై చర్యలు తీసుకోకుండా గత ప్రభుత్వం అధికారుల చేతులు కట్టేసిందని శివకుమార్ విమర్శించారు. కానీ, తమ ప్రభుత్వం మాత్రం అలాంటి పని చేయదని, ఇలాంటి భవనాలపై చర్యలు తీసుకునే అధికారం బృహత్ బెంగళూరు మహానగర పాలిక (బీబీఎంపీ), బెంగళూరు డెవలప్‌మెంట్ అథారిటీ (బీడీఏ), బెంగళూరు మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (బీఎంఆర్‌డీ)కు ఇస్తున్నట్టు తెలిపారు. అనధికారిక ఆస్తులకు రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తామని చెప్పారు. ఆక్రమణలను లేని నగరంగా బెంగళూరును తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వివరించారు. ముంపు నుంచి నగరానికి శాశ్వత పరిష్కారంపై మాట్లాడుతూ వరద కాలువలు నిర్మిస్తామని, వాటి వెంబడి ఉన్న రోడ్లను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. తొలి విడతలో ఇలాంటి రోడ్లను 300 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయను న్నట్టు చెప్పారు.

## గత ప్రభుత్వం చేసినట్టు పంచాయతీ నిధులు పక్కదారి పట్టించవదు

అమరావతి : రాష్ట్రంలో జరిగే ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీపడొద్దని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తనిఖీలు చేస్తుండాలని ఆదేశించారు. ఉపాధి హామీ, ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం చేసినట్టు పంచాయతీ నిధులు పక్కదారి పట్టించవద్దు అని అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పంచాయతీల్లో అభివృద్ధి పనుల నాణ్యతపై అధికారులు నిన్న తనిఖీలు చేశారు. పనుల తనిఖీపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ, ఇతర అధికారులతో పవన్ కల్యాణ్ నేడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పై వ్యాఖ్యలు చేశారు.

## ఒకేసారి రెండు నగరాల మధ్య రెండు విమానాలు ప్రారంభించడం ఇదే తొలిసారి

అమరావతి : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇవాళ విశాఖ పర్యటనకు వచ్చారు. విశాఖ విమానాశ్రయంలో ఆయన రెండు కొత్త విమాన సర్వీసులు ప్రారంభించారు. ఈ రెండు విమాన సర్వీసుల్లో ఒకటి ఎయిరిండియా కాగా, మరొకటి ఇండిగో. ఈ రెండు విమానాలు విశాఖ-విజయవాడ మధ్య తిరగనున్నాయి. దీనిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, విశాఖ-విజయవాడ మధ్య ఫ్లయిట్ కనెక్టివిటీ పెంచాలని చాలా విజ్ఞప్తులు వచ్చాయని అన్నారు. ప్రజల కోరిక మేరకు



రెండు నగరాల మధ్య రెండు విమాన సర్వీసులను ప్రారంభించామని తెలిపారు. ఒకేసారి రెండు నగరాల మధ్య రెండు విమానాలు ప్రారంభించడం ఇదే తొలిసారి అని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఆయా రూట్లలో ఎక్కువ సీట్లు అందుబాటులోకి వస్తే టికెట్ ధరలు తగ్గుతాయని వివరించారు. విశాఖ-విజయవాడ మధ్య విమాన టికెట్ బహుశా రూ.3 వేలు ఉండొచ్చని పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ క్రమంలో విశాఖ-గోవా మధ్య కూడా విమాన సర్వీసులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని, భవిష్యత్తులో విశాఖ నుంచి అత్యధిక కనెక్టివిటీలు వచ్చేలా కృషి చేస్తానని చెప్పారు. భోగాపురంలో అంతర్జాతీయ ప్రమాణాలతో విమానాశ్రయం రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఎయిర్ సర్వీస్ యూనివర్సిటీని భోగాపురంలో నెలకొల్పాలని నిర్ణయించామని వెల్లడించారు. ఎయిర్ కార్గోపైనా ప్రత్యేక దృష్టి పెట్టామని, ఆ దిశగా ఇప్పటికే కొన్ని సమావేశాలు జరిగాయని అన్నారు. త్వరలో విశాఖ నుంచి అంతర్జాతీయ ఎయిర్ కార్గో సేవలు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఏపీలో విమానయాన అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వివరించారు.

**నూతన విమాన సర్వీసుల టైమింగ్స్**

ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్... ఉదయం 9.35 గంటలకు విశాఖపట్నంలో ప్రారంభమై, 10.35 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రాత్రి 7.55 గంటలకు బయలుదేరి, 9 గంటలకు విశాఖ చేరుతుంది. అలాగే ఇండిగో సర్వీసు రోజూ రాత్రి 7.15 గంటలకు విజయవాడలో బయలుదేరి 8.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 8.45 గంటలకు విశాఖలో బయలుదేరి, 9.50 గంటలకు విజయవాడ చేరుకుంటుంది.

# యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఏపీలో పారిశ్రామిక పాలసీలు

మొదటి పేజి తరువాయి



భారత కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ' నాలుగవసారి ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు మీ నుంచి రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడుల కోసం ఎదురు చూస్తున్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కియా ఒక ఉదాహరణ. రాష్ట్రంలో ప్రస్తుతం పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం నెలకొని ఉంది. ఏపీలో దేశంలోనే 2వ అతిపెద్ద తీరప్రాంతం ఉంది. త్వరలో 4 కొత్త పోర్టులు రాబో తున్నాయి. కర్నూలు జిల్లాను డ్రోన్ వ్యాలీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాలను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తయారు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఇప్పటికే దేశంలో తయారయ్యే సెల్ ఫోన్లలో 25 శాతం ఏపీలోనే తయారవుతున్నాయి. దేశవ్యాప్తంగా 50 శాతం ఏసీలు కూడా ఏపీలోనే తయారవుతున్నాయి. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా ప్రకాశం జిల్లాలో బయో ఫ్యూయల్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం" అని అన్నారు.

డిసెంబర్ నుంచి అమరావతి రాజధాని పనులు

కృష్ణా, గుంటూరు క్యాపిటల్ రీజయన్‌లో 5 బిలియన్ డాలర్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. డిసెంబర్ నుంచి అమరావతి నిర్మాణపనులు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. "గోదావరి జిల్లాల్లో ఆక్వా ఎక్స్ ఫోర్ట్స్, పెట్రో కెమికల్స్, గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో కెమికల్, ఫార్మా రంగాలపై దృష్టిసారించాం. రాష్ట్రానికి ఆర్థిక రాజధానిగా ఉన్న విశాఖపట్నంలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ డేటా సెంటర్ రాబోతున్నాయి. త్వరలో టీసీఎస్ సంస్థ తమ కార్యకలాపాలను ప్రారంభించబోతోంది. రాష్ట్రాన్ని గ్లోబల్ మాన్యూఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు యువకుడైన సాయికాంత్ వర్మ నేతృత్వంలో ఈడీబీని పునరుద్ధరించాం. రాజకీయంగా జాతీయ స్థాయిలో కీలకపాత్ర వహిస్తుండటం ఏపీకి కలసొస్తోంది. భారత్‌లో డేటా రెవెల్యూషన్ రాబోతోంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని పారిశ్రామిక వర్గాలు అంచనా వేస్తున్నాయి. అందులో ఏపీ కీలకపాత్ర పోషించబోతోంది. ప్రధాని మంత్రి మోదీ 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రం వేగవంతంగా ముందుకు సాగుతోంది. అమెరికాలోని వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు ఏపీకి వచ్చి రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వండి: శ్రీకర్ రెడ్డి

శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేశ్ అనేక ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అందులో భాగస్వామ్యం కావాలన్న ఉద్దేశంతో కాన్సులేట్ జనరల్ తరపున రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన డ్రోన్ సమ్మిట్ అందరినీ ఆకట్టుకుందని ప్రస్తావించారు. కాగా ఈ సమావేశంలో ఇండియాస్పోరా ఫౌండర్ ఎంఆర్ రంగస్వామి, ఫాల్కన్ ఎక్స్ కో ఫౌండర్ రాజు ఇందుకూరి, గూగుల్ వైస్ ప్రెసిడెంట్ రావు సూరపనేని, ఏ5 కార్పొరేషన్ సీఈవో వినయ్ కృత్తివెంటి, అప్లయ్డ్ మెటీరియల్స్ సిటీఓ ఓం నలమాసు, పై డాటాసెంటర్ సీఈవో కల్యాణ్ ముప్పనేని, గ్లోబల్ ఇండస్ట్రీ ఎనలిస్ట్స్ సీఈవో రాంరెడ్డి, ఐటీ సర్వ్ అలయెన్స్ ప్రతినిధులు హరి గక్కని, సురేషె మానుకొండ, వినోద్ బాబు ఉప్పు, వినయ్ పర్చూరి, రిఫిక్స్ ఏసీ సీఈవో అనిరుథ్ రెడ్డి, క్లియర్ స్టోన్ వెంచర్ డైరక్టర్ విష్ మిశ్రా, టీసీఎస్ బిజినెస్ యూనిట్ హెడ్ కేశవ్ వర్మ, నర్డ్జ్ ఏఐ సీఈవో సారీన్ షా, వెస్ట్ బ్రిడ్జి క్యాపిటల్ వైస్ ప్రెసిడెంట్ రవి కన్నెగంటి, బాటా ప్రతినిధులు శ్రీమతి విజయ ఆసూరి, జయరామ్ కోమటి, సిలికానాంధ్ర ప్రెసిడెంట్ ఆనంద్ కూచిభొట్ల, కార్యదర్శి రాజు చామర్తి, హాస్ బిజినెస్ స్కూల్ డైరక్టర్ ప్రొఫెసర్ సోలోమన్ దార్విన్, సోలిక్స్ టెక్నాలజీస్ సీఈవో సాయి గుండవల్లి, ఐసెరా కో ఫౌండర్, ముద్దు సుధాకర్, టాల్ హాస్పటల్స్ సీఈవో కిషోర్ గాదిరాజు, ఏపీ ప్రతినిధి బృందం సభ్యులు కార్తికేయ మిశ్రా, సాయికాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించేలా ప్లాన్.. మహిళా సంఘాలకు డిప్యూటీ సీఎం భట్టి వరాల జల్లులు

మొదటి పేజి తరువాయి



ఫీడింగ్ రూమ్, ఎస్‌బీఐ బ్యాంకు, భోజనశాల, బస్‌స్టాప్‌లు, పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వచ్చాక శాసనసభలో ప్రమాణం చేసిన అరగంటలోనే ఆలస్యం అవుతుందని అసెంబ్లీలోకే ఆర్టీసీ బస్సులను తెప్పించి మహిళలకు ఉచిత బస్సు రవాణా ప్రారంభించామని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉచిత బస్సు ప్రయాణం వినియోగిస్తున్నారని, ఆ టికెట్‌లకు అయ్యే ఖర్చు ప్రభుత్వం నెలకు రూ.400 కోట్లు ఆర్టీసీ డబ్బు కడుతోందని స్పష్టంచేశారు.?

ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు నిధులు టార్గెట్

ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలు ఆర్థికంగా బలపడడానికి కుటుంబమంతా బలపడుతోందన్నారు. మహిళలను ఆర్థికంగా నిలబడేటట్లు చేయాలని దాని కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎన్ని వేల కోట్లన Dwakra Women మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దాని కోసం మహిళలు కోట్లలో ఉన్నారు.. కాబట్టి ప్రతి ఏడాది పెంచుకుంటూ పోతామని, మొదటి సంవత్సరం రూ. 25 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని చెప్పినట్లు పేర్కొన్నారు.?

ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించేలా ప్లాన్

ఆర్టీసీలో డ్వాక్రా సంఘాల మహిళలను భాగస్వామ్యం చేయడానికి ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలో బస్సు యజమానులుగా స్వయం సహాయక సంఘాల్లోని మహిళా సభ్యులు మారనున్నారని అన్నారు. మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు ఇచ్చి ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించేలా ప్లాన్ చేస్తున్నామని వివరించారు. ఆ బస్సులను ఆర్టీసీ సంస్థకు అద్దెకు ఇప్పించి, దాని ద్వారా వచ్చే లాభాలతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. వ్యవసాయ ఆధారిత ఖమ్మం జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ తెచ్చి మహిళలను భాగస్వాములు చేయాలని నివేదికలు తయారు చేయిస్తున్నామని పేర్కొన్నారు.?

ప్రతి నియోజకవర్గంలో మహిళ ఇండస్ట్రియల్ పార్క్

ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు ఈ రాష్ట్రంలో ఉన్న women's groups మహిళలకు రుణాలు ఇప్పించి.. ఈ లక్ష కోట్లకు కూడా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం వడ్డీ కడుతుందని, మీరు ఎవరు వడ్డీ కట్టాల్సిన అవసరం లేదని వెల్లడించారు. మీరు తీసుకున్న డబ్బుతో పెట్టుబడులు, వ్యాపారం చేయాలని సూచించారు. వ్యాపారం చేయడం తెలియక పోతే.. ఐకేపీ సిబ్బందితో ట్రైనింగ్ క్లాస్‌లు ఏర్పాటు చేసి.. వ్యాపారం చేసే అనుభవజ్ఞులతో ట్రైనింగ్ ఇప్పించి వ్యాపారం చేయిస్తామని అన్నారు. ఇందుకోసం ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళల కోసం చిన్న చిన్న పరిశ్రమలు పెట్టడానికి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థికంగా నిలబడాలనేది తమ కోరిక అని, ఈ క్రమంలోనే వారికి అన్ని సహాయ సహకారం అందించడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. ఈ అవకాశం వినియోగించుకోవాలని మహిళలకు వివరించాలని, ఐకేపీ సిబ్బంది, అధికారులదే బాధ్యత అని ఆదేశించారు.

## రుషికొండ ప్యాలెస్ మీద కూటమి సూపర్ ప్లాన్

మొదటి పేజి తరువాయి



ఎందుకంటే పర్యాటకుల కోసం దానిని రిసార్ట్స్ గా వాడుదామని అనుకుంటే అది అత్యధికంగా ఉంది. అందులోని బాత్ రూములే బంగారంగా ఉన్నాయి. దానికి వేల ఖరీదును అద్దెగా పెట్టి బస చేసేందుకు ఏ టూరిస్టు వస్తారు అన్నది ఒక పెద్ద ప్రశ్న. పోనీ దానిని ప్రభుత్వ సమావేశాలకు వాడుకుందామా అంటే అది దానికి కూడా అనువుగా లేదు అని అంటున్నారు. అది అధికారిక నివాసంగా ఉంది తప్పించి మరే విధంగా వాడుకునేందుకు అవకాశం లేదు అని అంటున్నారు. దాంతో ఏమి చేయాలా అని ఆలోచిస్తున్న ప్రభుత్వానికి ఇపుడు ఒక మంచి ఆలోచన వచ్చింది అని అంటున్నారు. విశాఖపట్నం ఎటూ సినీ రాజధానిగా ఉంది. గతంలో అయితే దాదాపుగా ప్రతీ రోజూ షూటింగులు జరిగేవి. ఇపుడు కాస్తా తగ్గినా జరుగుతూనే ఉన్నాయి. ఏపీ ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ఏపీలో అభివృద్ధి చేయాలని అనుకుంటోంది. దాంతో పాటుగా వారికి ఏపీకి వచ్చేందుకు అనేక రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వాలని కూడా చూస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖలోని రుషికొండ మీద కట్టిన అత్యంత విలాసవంతమైన ప్యాలెస్ ని షూటింగులకు అద్దెకు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోంది అని అంటున్నారు. ఈ విధంగా ప్యాలెస్ ని ఇస్తే సినీ నిర్మాతలు దర్శకులు హీరోలు దానికి తమకు అనుకూలంగా మారుచ్కుని షూటింగులు చేస్తారని ఫలితంగా ప్రభుత్వానికి కూడా ఇతోధికంగా ఆదాయం వస్తుందని భావిస్తున్నారు. నిజంగా ఇది మంచి ఆలోచనగానే చెబుతున్నారు. ఐరావతం లాంటి ఈ ప్యాలెస్ ని భరించాలి అంటే సామాన్యులకు అసలు కుదిరేది కాదని అంటున్నారు. సినీ పరిశ్రమ వారికి దీనిని ఇస్తే కనుక షూటింగులు చేయడమే కాకుండా రుషికొండ ప్యాలెస్ కి మరింత పాపులారిటీని కూడా తీసుకుని వస్తారని ఆలోచిస్తున్నారుట. ఇక విశాఖకు తాజాగా వచ్చిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కూడా రుషికొండ భవనాలను తొందరలోనే వినియోగంలోకి తెస్తామని అంటున్నారు. అన్నీ అనుకూలిస్తే డిసెంబర్ లో ఈ భవనాలను వాడుకలోకి తీసుకుని వస్తామని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ భవనాలను పరిశీలించారు. ఆయన అక్కడ చాలా సేపు ఉండి మొత్తం చూసారు. ఆయన వెళ్లిన తరువాత కూటమి ప్రభుత్వం ఈ విధంగా ఆలోచన చేస్తోంది అంటే బహుశా ఇది పవన్ కళ్యాణ్ నుంచి వచ్చిన సూపర్ ప్లాన్ అని అంటున్నారు. ఏది ఏమైనా రుషికొండ ప్యాలెస్ ని సద్వినియోగం చేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.అంతే కాదు విశాఖకు షూటింగ్ స్పాట్ గా మరింత ప్రాధాన్యత పెరుగుతుంది. రానున్న కాలంలో టాలీవుడ్ చూపు కూడా విశాఖ మీద పడుతుంది అని అంటున్నారు. చూడాలి మరి ప్రభుత్వం నుంచి దీని మీద ఏ కీలక ప్రకటన వెలువడుతుందో.

## యాదవ సోదరులు కూడా ధర్మం వైపు నిలబడాలి'

మొదటి పేజి తరువాయి



యాదవ సోదరుల పాత్ర కీలకమైనదని చెప్పారు. నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వ కారణమని అన్నారు. సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తాను ఆనాడే చెప్పా.. ఇక నుంచి ప్రతీ ఏటా సదర్ సమ్మేళనం అధికారికంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. సదర్ అంటే యాదవుల ఖదర్ అని అన్నారు. సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాలని తెలిపారు. యాదవులు రాకీయంగా ఎదగాలని యువ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్యసభ కు పంపించామని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో రాజకీయాల్లో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ నగరంలో యాదవ సోదరులు పశు సంపదను పెంచి పోషించారు. ఆనాడు మూసీ పరివాహక ప్రాంతాల్లో యాదవ సోదరులు పశుగ్రాసాన్ని పెంచుకునేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం మురికి కూపంగా మారిన మూసీ కి పునరుజ్జీవం కల్పిస్తామని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి యాదవ సోదరులు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఏ శక్తులు అడ్డొచ్చినా నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్‌ది అని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతవాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరచబోతున్నామని అన్నారు. యాదవ సోదరులు అవా కాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆనాడు ముషీరాబాద్‌లో అంజన్ కుమార్ యాదవ్ ను గెలిపించి ఉంటే.. మీవైపు నుంచి మంత్రిగా నిలబడేవారని కీలక వ్యాఖ్యలు చేశారు. అంజన్ కుమార్ ఓడినా యాదవ సోదరులకు ప్రాధాన్యత ఉండాలనే అనిల్‌కు రాజ్యసభ ఇచ్చామని తెలిపారు. 'శ్రీకృష్ణుడు కూడా ధర్మం వైపు నిలబడ్డాడు.. అందుకే కురుక్షేత్రంలో అధర్మం ఓడి ధర్మం గెలిచింది. యాదవ సోదరులు కూడా ధర్మం వైపు నిలబడాలి' అని సీఎం రేవంత్ రెడ్డి రిక్వెస్ట్ చేశారు.

## యానిమేషన్ రంగంలో దూసుకుపోతున్న భారత్

మొదటి పేజి తరువాయి



మీరు నన్ను అడిగితే, చాలా సంఘటనలు గుర్తుకు వస్తాయి. అయితే వీటిలో ఒకటి చాలా ప్రత్యేకమైనది. అది గత ఏడాది నవంబర్ 15న బిర్సా ముండా జన్మదినోత్సవం సందర్భంగా నేను ఆయన జన్మస్థలమైన జార?ండ్‌లోని ఉలిహతు గ్రామానికి వెళ్లాను. ఈ ప్రయాణం నాపై చాలా ప్రభావం చూపిందని మోదీ అన్నారు. ఛోటా భీమ్‌లాగా మన ఇతర యానిమేషన్ సిరీస్ కృష్ణ, మోటు-పత్లు, బాల్ హనుమాన్‌లకు కూడా ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. భారతీయ యానిమేటెడ్ పాత్రలు, చలనచిత్రాలు వాటి కంటెంట్, సృజనాత్మకత కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందుతున్నాయి. యానిమేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే విధంగా భారతదేశం ముందుకు సాగుతోంది. భారతీయ క్రీడలు కూడా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి పొందుతున్నాయి. భారత్‌లో సృజనాత్మక శక్తి ఉప్పొంగుతోంది. 'మేడ్ ఇన్ ఇండియా', 'మేడ్ బై ఇండియా' అనేవి యానిమేషన్ ప్రపంచంలో దూసుకుపోతున్నాయని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. 10 సంవత్సరాల క్రితం, భారతదేశంలో సంక్లిష్టమైన సాంకేతికతను అభివృద్ధి చేయవచ్చని ఎవరైనా చెప్పినప్పుడు, చాలా మంది దానిని నమ్మలేదు. పైగా ఎగతాళి చేసేవారు. కానీ నేడు దేశం సాధించిన విజయాన్ని చూసి.. వారంతా ఆశ్చర్యపోతున్నారు. ఒకప్పుడు మొబైల్ ఫోన్‌ల దిగుమతిదారుగా ఉన్న భారత్ నేడు ప్రపంచంలోనే మొబైల్ ఫోన్‌ల తయారీలో రెండవ అతిపెద్ద దేశంగా అవతరించింది. ఒకప్పుడు రక్షణ పరికరాలను అత్యధికంగా కొనుగోలు చేసిన భారతదేశం నేడు 85 దేశాలకు వాటిని ఎగుమతి చేస్తోంది. అంతరిక్ష సాంకేతికతలో చంద్రుని దక్షిణ ధ్రువం దగ్గరకు చేరిన మొదటి దేశంగా భారతదేశం అవతరించింది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

శుభోదయం

సోమవారం - 28 -అక్టోబర్-2024

## పుట్టపర్తి ప్రజలకు మారెమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి

### పలు వివాహాలకు హాజరైన

### పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





పుట్టపర్తి, (శుభోదయం న్యూస్): పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలపై గంట్ల మారెమ్మ సత్య దేవత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలంలోని గంట్ల మారెమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఎమ్మెల్యే కి సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుముల పల్లి హై స్కూల్ మాజీ కౌన్సిలర్ పోతన్న కుటుంబీకులకు సంబందించిన వారి వివాహ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే బ్రాహ్మణ పల్లి లో గంధమనేని, మల్లెల వారి పిలుపు మేరకు వెంకటేష్ వెడ్స్ నందిని వివాహానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి చిరు కానుకను ఎమ్మెల్యే బహుకరించారు.

### గోరంట్లలో జరిగిన వివాహానికి ఎమ్మెల్యే హాజరు.

పుట్టపర్తి మండలం గువ్వలగుట్లపల్లికి చెందిన కాంట్రాక్టర్ వెంకటాద్రి కుటుంబ సభ్యులు చెందిన నూతన వధూవరులు శ్రీనాథ్ వెడ్స్ గంగాదేవి వివాహనికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు నిండు నూరేళ్లు నూతన దంపతులు ఎంతో సంతోషంగా ఆరోగ్యంగా కలసి మెలసి వారు జీవితం గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక టిడిపి నాయకులు బోయ రామాంజనేయులు మనోహర్ ఉమాపతి బొమ్మయ్య విజయ్ కుమార్ వెంకటాద్రి టీడీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదినారాయణ కాలనికి మౌలిక సదుపాయాలు కల్పించండి

### కారంపూడి, మండల రిపోర్టర్ -



కె. సాగర్ (శుభోదయం న్యూస్): కారంపూడి మండలం, కారంపూడిలో ఇల్లు లేని నీరుపేదల కోసం డా. ఆదినారాయణ సుమారు 1996 వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం చొరవతో స్థలం మంజూరు చేయించారు. అయన కృషికి నిదర్శనంగా ఆ కాలనికి తన పేరు పెట్టడం జరిగింది.సుమారుగా రెండు వందల కుటుంబాలు ఆ కాలనిలో నివాసం ఉంటున్నాయి. అప్పటినుండి ఇప్పటికి వరకు ఆ కాలనికి సరైన సదుపాయాలు లేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదురకొంటున్నారు. పూర్ టూ రిచ్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధి అని ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ పల్లె పండుగలనే బృహత్తర కార్యకమాలను నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకోమని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన గాని నారాదుని వలె అధికారులు నాయకులకు భజన చేస్తూ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వహరిస్తున్నారని ప్రజలలో వినికిడి ప్రాంతీయ నాయకులు సైతం తమ వైపు ఎలక్షన్ సమయాలలో తప్ప మిగత సమయాలలో తిరిగి చూడరని కాలని వాసులు వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రాంతీయ నాయకులు చొరవ తీసుకొని కాలనీ వాసుల జీవనాభివృదికి కృషి చెయ్యాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జానీ, మురళి, లక్ష్మయ్య,సిపిఐ బాబు, జనసేన ఎస్. సి సెల్ నాయకుడు పాలేపోగు బాబు పాల్గొన్నారు.

## టీడీపీతోనే ముస్లిం మైనారటిల రక్షణ :

## మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి




నంద్యాల, మండల రిపోర్టర్- మోహన్ (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పాలనలోనే ముస్లిం మైనారటిలకు రక్షణ అని, ఉర్దూను రెండవ అధికారిక భాషగా చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే దక్కిందని ఆంధ్రప్రదేశ్ మైనార్టీ మరియు న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు అలాగే మీ అందరి సహకారంతో నంద్యాలలో ఉర్దూ కేంద్రియ విద్యాలయం కోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడుతానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఆదివారం నంద్యాల పట్టణంలోని నేషనల్ పిజి కళాశాల ఆవరణలో ఆల్ మైనారటీ ఎంప్లాయిస్ వెల్ ఫేర్ అసోసియేషన్ ( ఆల్ మేవా ) వ్యవస్థాపకులు సయ్యద్ ఉసెన్ అధ్యక్షతన జిల్లా వార్షిక మహాసభ జరిగింది. ఈ మహాసభకు రాష్ట్ర ముస్లిం మైనారటి సంక్షేమ శాఖ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత వైసీపీ ఐదేళ్ళ పాలనలో ముస్లిం మైనారటిలకు రక్షణ కరువైందని, సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వ పాలనలో ముస్లింలకు రక్షణ ఉంటుందన్నారు. మైనార్టీలకు ఏ సమస్య వచ్చినా నేను ముందుండి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు . గత టిడిపి పాలనలో ఎన్నో మసీదులకు , ఈద్గాలకు మైనార్టీ శాఖ నుంచి ఎన్నో నిధులు కేటాయించి వాటి అభివృద్ధిని చేశామన్నారు . ఇప్పుడు కూడా ఆ అల్లా దయతో మైనార్టీ శాఖ నంద్యాలకు రావడం చాలా సంతోషమని మైనార్టీ సమస్యలు ఏవి ఉన్న కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేసింది చంద్రబాబు పాలనలోనే అని వాటిని పూర్తిగా జగన్ గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఉర్దూ స్కూల్లు, కళాశాలను పట్టించుకోలేదని ఆమె విమర్శించారు. ఉర్దూ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తానని, ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కొనసాగించాలని ఎంపీ విన్నవించారు. ముస్లిం ఉద్యోగులకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని, నంద్యాల ఎమ్మెల్యే, రాష్ట్ర ముస్లిం మైనారటి సంక్షేమ శాఖ మంత్రి గా ఎన్ ఎం డి ఫరూక్ ఉండడం అదృష్టం అన్నారు. మా నాన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎప్పుడు చెప్పేవారని, భారతదేశం లౌకిక దేశం అని, అన్ని మతాలను గౌరవించినప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని చెప్పారాని గుర్తు చేసుకున్నారు.నేను హిందువు అయినా ఇతర మతాలను గౌరవించడం తాను నేర్చుకున్న విద్య అని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. ఈకార్యక్రమంలో ఆల్ మేరా రాష్ట్ర సలహాదారుడు అబు లైజ్, జిల్లా గౌరవాధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లాలో పలు ప్రాంతాలలో

## ఏకకాలంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ



నంద్యాల మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి ఉంచి క్రింద తెలిపిన పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

### కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన ప్రదేశాలు:



1). డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొచ్చేరువు గ్రామం. 2).ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ సిరివెళ్ల పోలీసు స్టేషన్ పరిదిలోని మహదేవపురం గ్రామం. 3).నంద్యాల తాలూకా రూరల్ పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో. 4)నందికొట్కూర్ రూరల్ పవన్ పాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్కాల గ్రామంలో. 5).రేవనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద కొప్పెర్ల గ్రామంలో అనుమానితులు నేరచరిత్ర గలవారి ఇళ్లలో ఏకకాలంలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని 43 మోటర్ సైకిళ్లను సీజ్ చేయడంతో పాటు గ్రామస్తులతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కోన్నారు.ఈ విధంగా కార్డెన్ సర్చ్ ఆపరేషన్ చేయడం వలన పట్టణాలలో గ్రామాలలో ఎలాంటి నేరాలు జరగకుండా ఉంటాయని నేరాలు చేసిన వారిని పోలీసులు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరని ప్రజలు తెలియజేస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# ముస్లిం మైనార్టీ షేక్ పాత్మాభి అమాయకురాలిపై ఒక కీ చకుడుతో చేతులు కలిపిన పరవాడ ఎమ్మార్వో అంబేద్కర్

### కాంగ్రెస్ పార్టీని వీర్ర వీగిపోతున్న

### ఆర్.ఆర్ రాజుల నాయుడు





విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్ ): అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన. పరవాడ ఎమ్మార్వో ఆఫీస్ విధులు నిర్వహిస్తున్న ఒక మహానీయుడు పేరు పెట్టుకున్న అంబేద్కర్ చేసేదంతా అక్రమ దందాలు రికార్డులు తార్మర్లు ప్రజా ప్రతినిధులు రాజకీయవేత్తలు వైపే మప్పు చూపుతున్న అంబేద్కర్ అమాయకమైన ప్రజలతో చలగాటాలు రాజకీయ ముసుగులో ఒక కీచకుడు తో చేతులు కలిపి కుట్ర సాధిస్తున్న రెవెన్యూ అధికారి అంబేద్కర్ ఒక నిరుపేదలు అయినటువంటి ఒక ముస్లిం మైనార్టీ పొట్ట కుట్టి కోసం చిన్న బడ్డీ కొట్టు పరవాడ బీసీ కాలనీ 13 సంవత్సరాల



కానుంచి జీవనోపాదం సాగిస్తుంది. తన యొక్క భర్త లేకపోవడం వల్ల ఇద్దరు కుమార్తెలతో అలాగే తన కొడుకు సహాయంతో ఒక మాంసం కొట్టే వ్యాపారం నడిపించుకుంటుంది అయితే గతంలో కూడా తన కొడుకు పైకి కొంతమంది ముస్లిం మైనార్టీ వ్యక్తులు ప్రజాప్రతినిధులు వచ్చి దుర్భష లాడారు అయితే తన కొడుకు జీవన ఉపాధి కోసం ఎన్నో గొడవలు పడి పరవాడ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారు. అంతేకాకుండా అప్పట్లో విశాఖ ఉమ్మడి ఉండడంతో జిల్లా కలెక్టర్ దీని మీద యాక్షన్ తీసుకొని ఆమె యొక్క కొడుకును రక్షణ కల్పించమని జిల్లా కలెక్టర్ ఆదేశించారు పరవాడ పోలీస్ స్టేషన్ కి కాలం మారే కొలది పరవాడ కాంగ్రెస్ పార్టీ రాజకీయం ముసుగులో తిరుగుతున్న



ఒక కీచకుడు తన యొక్క షాప్ దగ్గరికి వెళ్లి ప్రతి ఆదివారం పూట మాసం ఇవ్వాలని డిమాండ్ చేసేవాడు. లేనియెడల మీ షాప్ తీన్ చేస్తానని బెదిరింపులు చేసేవాడు. అధికారులకు కంప్లైంట్లు చేసేవాడు తను ఒక్కటే కాకుండా పరవాడలోని ప్రతి షాపుల దగ్గరికి వెళ్లి దౌర్జన్యాలు చేస్తున్న ఆర్.ఆర్ రాజులనాయుడు. నేను కాంగ్రెస్ పార్టీ లీడర్ నేని నన్ను ఎవరు ఏం చేయలేరు పోలీస్ వారు నాకు సపోర్ట్ అని ఎమ్మార్వో ఆఫీస్ కూడా నేను చెప్పిందే చేస్తారని బెదిరింపులు చేసేవాడు తన యొక్క కొడుకు నీ ఇష్టం వచ్చిన చేసుకొని చెప్పాడు అయితే ఎమ్మార్వో ఆఫీస్ లో అధికారితో చేతులు కలిపి కుమ్మక్కయి డబ్బులు డిమాండ్ చేశారు. సార్ ఎందుకు నోటీసులు పంపించారు అని అడిగితే ఎక్కువగా మాట్లాడితే ఎస్సీ ఎస్టీ కేసు కింద కేసులు పెడతానని అధికారుల మీద తిరగబడుతున్నామని నిన్ను కేసులో బుక్ చేసి లోపలికి తొగిస్తానని బెదిరించేవాడని తన యొక్క తల్లి మీడియాకు తెలియపరిచింది. పరవాడ గ్రామంలో ఎన్నో గ్రామకంఠంలో కొండలు గుట్టలు అన్ని మాయమైపోయాయి. గడ్డ వాగులు కూడా కబ్జాకు గురయ్యాయి. అవి పట్టించుకోకుండా ఒక నిరుపేద అయినటువంటి ఒక ముస్లిం మైనార్టీ అయిన షేక్. పాత్మాభి. ఇబ్బంది పెడుతున్నా పరవాడ తాసిల్దార్ అంబేద్కర్. ఆర్.ఆర్ రాజులనాయుడు తినే ఒక ఊరు నర్సీపట్నం నుంచి వచ్చి కాంగ్రెస్ పార్టీ నాయకుడని పెత్తనం చాలా ఇస్తున్నాడు అంతేకాకుండా ప్రభుత్వ భూమి గడ్డ వాగు సర్వే నంబర్ 9 కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపట్టిన ఆర్.ఆర్ రాజుల నాయుడు. ఈ విషయం పరవాడ తాసిల్దార్ కి తెలియపరిచిన సరే అయింది నాకు సంబంధం లేదు నీ ఒక్కదానిదే నేను తొలగిస్తాను మిగతా వారి మీద నాకు సంబంధం లేదు అని స్పష్టంగా తెలియపరిచారు ఇదెక్కడి న్యాయమని తన తల్లి ప్రశ్నిస్తే పక్కన కర్ర తీసుకొని కొట్టడానికి వచ్చిన తాసిల్దార్ అంబేద్కర్ గతంలో కూడా ఇదే వేధింపులు అయితే వార్తాపత్రికలో ఎన్నో కథనాలు రాశారు ఇప్పుడు కూడా కన్నీరుతో మీడియా వాళ్లకి తెలియపరుస్తున్నాను నా పొట్టకూటి కొట్టొద్దని లేదంటే నాకు ఏదైనా జీవన ఉపాధి కల్పించేలా మీడియా వారిని కన్నీరుతో వేడుకుంటున్న షేక్ ఫాతిమాభి.

## మత్స్యకారుల అభివృద్ధికి ఎంతైనా ఖర్చుచేస్తాం -ఎమ్మెల్యే



బిట్రగుంట (శుభోదయం న్యూస్) : కావలి నియోజకవర్గం బోగోలుమండలంలోని తీరప్రాంతగ్రామమైన తాటిచెట్లపాలెం అభివృద్ధికి కేంద్రప్రభుత్వం రెండుకోట్లు మంజూరుచేసిందని, ప్రకృతి వైపరీత్యాలతో గ్రామానికిసమీపంలోని తీరంకోతకు గురికాకుండా గ్రామస్తుల అభ్యర్థనమేరకు రాతిగోడనిర్మాణం చేపడుతామని కావలిశాసనసభ్యుడు దగుమాటివెంకటకృష్ణారెడ్డితెలిపాడు. ఆదివారం తాటిచెట్లపాళానికివచ్చిన ఆయనకుమహిళలు దారిపొడుగున నీళ్లుచల్లి, ముగ్గులువేసి, పూలవర్షంతో స్వాగతంపలికారు. జిల్లాఅధికారులతో కలిసి కోతకుగురైనప్రాంతాన్ని పరిశీలించినఅనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయనమాట్లాడుతూ ఎన్నికలకుముందు తెలుగుదేశంపార్టీ మీదనమ్మకంతో ఎలాంటిఅభివృద్ధి



చేపట్టని వైసీపీనాయకులను గ్రామంలో నుండి తరిమికొట్టినగ్రామం తాటిచెట్ల పాలెంఅని, గ్రామస్తులుతనపైఉంచిన నమ్మకాన్నివమ్ముచేయకుండా గ్రామం అభివృద్ధికిఎంతైనాఖర్చుచేస్తామన్నారు. కేంద్రప్రభుత్వంఇచ్చిన రెండుకోట్లకు తన సొంతనిధులుమరికొంత జోడించి గ్రామంలో మౌలికవసతులకల్పనకు వెచ్చించడంజరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నియమావళిప్రకారం మౌలిక వసతులకల్పనకు 70 శాతం మత్స్యకారుల ఆర్థికస్థితిని మెరుగుపరిచేందుకు 30% ఖర్చు చేయవలసిఉందన్నారు. గతంలో తెలుగుదేశంపార్టీహయాంలో సిపిఎస్ స్కీంకింద తాగునీటిఅవసరాలకు 34 కోట్లుమంజూరుచేసిందని, ఆపథకాన్ని కొనసాగించి తాటిచెట్లపాలెంవరకు మంచినీటిసరఫరాచేస్తామన్నారు. గ్రామంలో సోలార్ పవర్ లైట్లు, తాగునీరు, అర్హులైనవారందరికీ పక్కా గృహాలు, ప్రకృతివైపరీత్యాలకు వినియోగించే స్పీడుబోటు, విద్యుత్తు లైనుఆధునీకరణ, వంటి పనులుయుద్ధప్రాతిపదికన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కావలిరెవెన్యూ డివిజనల్ అధికారివంశీకృష్ణ, మత్స్యశాఖజాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, ఏపిఈడబ్ల్యూఐడి సి ఈఈ రమణ, డిఈ సుబ్బారావు, ఏఈ శ్రావణ్ కుమార్, బీసీకెనాల్ డీఈ విజయభాస్కర్ రెడ్డి,బోగోలుతాసిల్దార్ సురేశ్ బాబు, ఫిషర్మేన్ కోపరేటివ్ సొసైటీఅధ్యక్షుడు పాలిసెట్టి, జిల్లాటిడిపి ఉపాధ్యక్షుడు బీదగిరిధర్, నియోజకవర్గలీగల్ సెల్ అధ్యక్షుడురాజకుమార్ చౌదరి, టిడిపిమండలకన్వీనర్ మాలెపాటినాగేశ్వరరావు, మాజీ సోమశిలప్రాజెక్టుకమిటీచైర్మన్ కండ్లగుంటమధుబాబునాయుడు, స్థానికనాయకులు నాగరాజదాసు, త్యాగరాజు, శ్రీనివాసులు, ప్రార్థన రావు, బసవయ్య, వెంకరెడ్డి, ఆదిశేషయ్య, బడుగువెంకయ్య తదితరులుపాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన

## నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సి మారుతీ దేవి



కావలి (శుభోదయం న్యూస్) : కావలివ్యవసాయశాఖ కార్యాలయంలోశనివారం జిల్లా వనరులకేంద్రంనెల్లూరు సహాయ వ్యవసాయసంచాలకులు సి. మారుతీదేవి ఆధ్వర్యంలో కావలి డివిజన్ పరిధిలోని రైతుసేవ కేంద్రాలసిబ్బందికి శిక్షణ కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈశిక్షణకార్యక్రమం అనంతరం కావలిమండలం కొత్తపల్లిగ్రామంలో పకృతి వ్యవసాయాన్ని నెల్లూరుసహాయ వ్యవసాయసంచాలకులు దేవి, కెవికె శాస్త్రవేత్త డాక్టర్ కె కిరణ్ కుమార్ రెడ్డి కావలివ్యవసాయ సంచాలకులు చల్లనాగరాజు, పకృతివ్యవసాయం అడిషనల్ డి పి ఎం మునిరత్నం లు పరిశీలించారు. గ్రామానికిచెందిన మాల్యాద్రి అనేరైతుతన8ఎకరాల పొలంలో 30 రకాల వరి వంగడాలతో ప్రకృతివ్యవసాయం చేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో సస్యరక్షణ చర్యలు ఎలాచేస్తున్నారు, వాటి వలనపంటలకు ఎలాంటి ఉపయోగం ఉంటుందనేది సిబ్బందికి చూపించడానికి ఆరైతు పొలంలోకివెళ్లి ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించారు. ప్రకృతివ్యవసాయంలో రైతు పాటిస్తున్న సస్యరక్షణచర్యలు చాలాబాగున్నాయని సంతోషం వ్యక్తంచేశారు. పై కార్యక్రమంలో వి.ఓ.ఏలు, వి హెచ్ ఏ లు, వి యన్ ఏ లు పాల్గొన్నారు.

## రాయల్ ఫ్యామిలీ గార్డెన్ రెస్టారెంట్ ను ప్రారంభించిన డాక్టర్ ఉగ్ర



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందు (డివి సెంటర్) నూతనంగా ఏర్పాటుచేసిన రాయల్ ఫ్యామిలీ గార్డెన్ రెస్టారెంట్ ను ప్రారంభించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. ఈ సందర్భంగా నిర్వాహకులతో



మాట్లాడుతూ మంచి నాణ్యత ప్రమాణాలతో రుచికరమైన వంటకాలతో వినియోగదారులను ఆకర్షించాలని తద్వారా వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ కుమార్,ఉప్పలపాటి హరిబాబు, సయ్యద్ అమిర్ బాబు,కోటిరెడ్డి, మెంటా నరసింహారావు, పందిటి హరీష్, సాంబయ్య, షేక్ కాజా రహమతుల్లా, కోట నరసింహారావు, కోట చరణ్ తేజ, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ముస్లీం యువకుల అంత్యక్రియాల్లో పాల్గొని పాడేలను మోసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

### వై. పాలెం, మండల రిపోర్టర్ -





నారయణ (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు యువకుల భౌతికకాయాన్ని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం జరిగిన అంత్యక్రియాల్లో పాల్గొని మసీదులో జరిగిన జనాజా నమాజు ను చదివి మస్లీంలతో కలిసి ఆయువకుల భౌతిక కాయలను భుజం భుజం కలిపి పాడేను ఖబరస్థాన్ వరకు మోసారు. చనిపోయిన యువకుల దగ్గర పార్టీలను చూడకుండ, ఈ నియోజక వర్గ శాసనసభ్యులుగా పరామర్శించడం తనభాధ్యతగా ప్రమాదం జరిగిన రాత్రినుంచి ఆసుపత్రి వద్దకు రావాడం, ఆతరువాత భౌతికాయాలను సందర్శించడం అంత్యక్రియాల్లో పాల్గొని మానవత్వం చాటడంపై పట్టణంలో చర్చకు



దారితీసింది.చనిపోయిన యువకుల దగ్గరపార్టీలెంది , ఓట్లెంది, మానవత్వం చాటి పరామర్శలు తప్ప శిలేసుకుని ఎవరుండరిక్కడ అందరికి ఆరడుగుల జాగే కాస్తా ఎనక ముందు అంతే నంటూ పలువురు ముస్లీం పెద్దలు నిట్టుర్చారు. ఎంఎల్ఏ తో పాటు ముస్లీనాయకులు షేక్ జిలాని, సయ్యద్ జబీల్, ముస్లీం యూత్ సోసైటీ అధ్యక్షులు డా .షేక్ , ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

# భారీగా పెరిగిన వంటనూనెల ధరలు



స్టేట్ బ్యూరో– కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): దీపావళి పండుగకు ముందు వంటనూనెల ధరలు అమాంతం పెరిగాయి. గత నెలలో ?100గా ఉన్న లీటర్ పామాయిల్ ధర ?137కి చేరగా, సోయాబీన్ ?120 నుంచి ?148, సన్ఫ్లవర్ ?120 నుంచి ?149, ఆవ నూనె ?140 నుంచి ?181, వేరుశనగ నూనె ?180 నుంచి ?184 మేర పెరిగాయి.దేశీయంగా నూనె గింజల సాగు పెద్దగా లేకపోవడం, దిగుమతి సుంకాల పెంపుతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. కొత్త పంట వచ్చే వరకూ ధరలు దిగిరావని అంచనా వేస్తున్నారు.

# సామకోటి సొంత నిధులతో రహదారి పునరుద్ధరణ



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ): శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని వడ్డివంక సమీపంలోని రహదారిని శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తన సొంత నిధులతో పునరుద్ధరించారు. ఆదివారం జెసిబి ని ఏర్పాటు చేసి రహదారిని బాగు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వడ్డి వంక సమీపంలోని రహదారి అధ్వానంగా మారడంతో పాటు గత కొద్ది రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల మరింత దిగజారిపోతుండటంతో వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై ఏర్పడిన గుంతలు మరియు ఇరువైపులా పెరిగిన ముళ్ళపొదలతో రాత్రి వేళ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ సమస్యపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేసి సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో అక్కడ పరిస్థితిని గమనించి తన సొంత నిధులతో రహదారి పునరుద్ధరణ పనులకు ముందుకు వచ్చాను జెసిపి యంత్ర సహాయంతో రహదారి పక్కన ఉన్న ముళ్ళపొదలను తొలగించి, గుంతలను పూడ్చి రహదారిని బాగు చేయించామని తెలిపారు. ఈ చర్య వల్ల వాహనదారులకు ప్రయాణం సులభమైందన్నారు.సామకోటి ఆదినారాయణ సత్వర స్పందన పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి మరమ్మతులు పుట్టపర్తి ప్రాంతంలో మరింత వేగంగా జరగాలని స్థానికులు ఆశాభావంతో ఉన్నారు.

# ప్రకాశం బ్యారేజ్ టు శ్రీశైలం సీ ప్లేన్ సర్వీస్ !



స్టేట్ బ్యూరో– కోటేశ్వరావు (శుభోదయం న్యూస్) : శ్రీశైలం పాతాళగంగలోని కృష్ణానది , బెజవాడ ప్రకాశం బ్యారేజీ ల్యాండింగ్ పాయింట్లుగా సీ ప్లేన్ సర్వీసును ప్రభుత్వం ప్రారంభించనుంది. శ్రీశైలంలో నవంబర్ 9న ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. లాంఛనంగా సీప్లేన్ సర్వీసును ప్రారంభించనున్నారు. ఈ ప్లేన్ సర్వీస్ కోసం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కృషి చేశారు. గాలిలో ఎగరగలిగే, నీటిపై తేలగలిగే, ఎక్కడైనా ల్యాండ్ అవ్వగలిగే కెపాసిటీ ఉన్న ఈ సీ ప్లేన్స్ అమెరికా, మాల్దీవులు వంటి దేశాలలో పర్యాటకంగా అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీరప్రాంతం అధికంగా ఉన్న నేపథ్యంలో పర్యాటకంగా ఏపీకి ఇది బాగా ఉపయోగపడుతుందని రామ్మోహన్ నాయుడు ఈ ప్రాజెక్టు ఏపీకి వచ్చేలా కృషిచేశారు. ఈ విమానాలు పర్యాటకంగానే కాకుండా మెడికల్ ఎమర్జెన్సీ సమయంలో, ఏవైనా ప్రకృతి విపత్తుల సమయంలో కూడా ఉపయోగపడతాయి. కేంద్రం సీ ప్లేన్ విధానాన్ని ప్రవేశపెట్టిన వెంటనే దానిని ఏపీలో అమలు చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఆ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.సీప్లేన్ అందుబాటులోకి వస్తే పర్యాటకంగా అటు విజయవాడ, ఇటు శ్రీశైలంకు మంచి బూస్టప్ అవుతుంది. పర్యాటకులు ఒకే రోజు తక్కువ వ్యవధిలో రెండు పుణ్యక్షేత్రాలను దర్శించుకునే అవకాశం లభిస్తుంది. ప్రజాదరణ ఉంటే మరిన్ని సీ ప్లేన్ సౌకర్యలను ఇతర చోట్లకూడా ఏర్పాటు చేసే అవకాశాలు ఉంటాయి.

# ఇసుక అక్రమ వ్యాపారం చేసేవారిపై కఠిన చర్యలు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



స్టేట్ బ్యూరో– కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్) : నందిగామ: ఎన్టీఆర్ జిల్లాలో వ్యక్తిగత అవసరాల పేరుతో ఇసుక అక్రమ వ్యాపారం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హెచ్చరించారు. ఆదివారం కాకాని నగర్ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో మాట్లాడుతూ …వ్యక్తిగత అవసరాల పేరుతో ఇసుక తవ్వకాలు చేపట్టే ప్రాంతాల్లో చట్టాన్ని అమలు చేయాలని, చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు తక్కువ ధరకు ఇసుక ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇసుకపై సీనరేజ్, జీఎస్టీ రద్దు చేసిందన్నారు. స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుక తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. స్థానిక అవసరాలకు నదుల్లో ఇసుక సేకరించేవారు స్థానిక అధికారులకు సమాచారం అందించిన తరువాత మాత్రమే తవ్వకాలు జరపాల్సి ఉంటుందని సూచించారు.ఇసుక తీసుకెళ్లే వాహనాలపై ఉచిత ఇసుక పథకం బ్యానర్ ఉండాలన్నారు. బల్క్ బుకింగ్ ద్వారా ఇసుక కావాల్సిన వారు దరఖాస్తు చేసుకుంటే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. కేసులు పెట్టడమే కాకుండా పీడీ యాక్టును ప్రయోగిస్తామన్నారు. ఇసుక రవాణాకు ఈ–ట్రాన్సిట్ ఫారం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇసుక రవాణా చేసే ప్రతి వాహనానికి జీపీఎస్, ఉచిత ఇసుక బ్యానర్ ఉండాలన్నారు.

# శ్రీ శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పందిటి




ప్రకాశం జిల్లా బ్యూరో –చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్యవైశ్య ప్రముఖులు టిడిపి యువ నాయకులు పందిటి హరీష్. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఆదివారం నారాయణ స్వామిని దర్శించుకోవడం గోపూజ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషం కలిగించిందని అన్నారు. ఆలయ ఈవో గిరిరాజు నరసింహ బాబు, ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు వేద పండితులచే హరీష్ కు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు.ం

# ప్రజా సమస్యలు పరిస్కరిస్తా

## పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య



సిద్ధవటం, మండలం విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): ప్రజాసమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్యఅన్నారు.ఆదివారం ఉదయం ఆయన బొగ్గిడివారిపల్లి,నేకనాపురం పంచాయతీలలో సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భంగా ఆయన కు నేకనాపురం గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.ముఖ్యంగా కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు, అలాగే నూతన ఆలయ నిర్మాణం తదితర సమస్యలు తీసుకురా వాటిని పరిస్కరిస్తానని తెలిపారు ఆయన టిడిపి యువ నాయకుడు పుత్తా రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దగ్గుబాటి యువత మరియు ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ టీమ్ సహాయం



రామగుండం మండలం రిపోర్టర్–తిరుపతి, (శుభోదయం న్యూస్): తెలంగాణ దగ్గుబాటి యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆత్మీయ సోదరులు కి శే శ్రీ బూడిద రాజేష్ గారు కాలం చేయడం జరిగింది. ఆ కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశ్యం తో తెలంగాణ / ఆంధ్రప్రదేశ్ / హెల్పింగ్ హాండ్స్ టీమ్ దగ్గుబాటి అభిమాన సోదరులందరు కలిసి ?100000 లక్ష రూపాయలను చిన్నారి లాస్య శ్రీ పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. తెలంగాణ దగ్గుబాటి యువత రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పురుషోత్తం గారు, రాష్ట్ర అధ్యక్షులు సోమ సుందర్ గారు, మొదటగా రాజేష్ గారి చిత్ర పటం వద్ద పూలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం లో ఆపిల్ బాలు గారు,కోటి గారు, రఫిక్ గారు, వీరస్వామి గారు, రాజేందర్ గారు అలాగే వివిధ జిల్లాల నుండి వచ్చిన అభిమాన సోదరులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయిన స్థానిక అభిమాన సోదరులకు అలాగే వివిధ జిల్లాల నుండి వచ్చిన దగ్గుబాటి అభిమాన సోదరులకు కృతజ్ఞతలు.

# బిజేపి పార్టీ 2024 సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భారీ స్పందన

## బిజెపి మహిళ మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య



రామగుండం మండలం రిపోర్టర్–తిరుపతి,(శుభోదయం న్యూస్): స్థానిక ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ వారాంతపు సంతలో బిజెపి మహిళా మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య ఆధ్వర్యంలో బిజెపి పార్టీ 2024 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్



గొట్టేముక్కుల సురేష్ రెడ్డి హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అలాగే మన దేశ భవిష్యత్తు బాగుండాలంటే నరేంద్ర మోడీ ఉండాలని ప్రజలు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి భారీగా తరలివచ్చారు ప్రపంచంలోని అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి నిలుస్తుందని అన్నారు. దేశ అభివృద్ధి, రక్షణకు బిజెపి పాటుపడుతుందని ప్రజలందరూ స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వాన్ని స్వీకరించాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు భారీ స్పందన లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పెద్దపెల్లి జిల్లా ప్రబారి ఆరుముళ్ళ పోచం, రామగుండం ప్రబారి క్యాతం వెంకటరమణ, దళిత మోర్చ జనరల్ సెక్రెటరీ కాసిపేట శివాజీ, సోమారపు అరుణ్ కుమార్ లావణ్య, మంజుల, శ్వేత, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సహృదయపూర్వక ఫౌండేషన్ యూఎస్ఏ మరియు నీడ స్వచ్ఛంద సేవ సంస్థలు సేవలు వెలకట్టలేనివి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్–సురేష్, (శుభోదయం న్యూస్): స్థానిక విటల్ నగర్ కు చెందిన నిరుపేద పేషంట్ మేకల సరోజ వయసు 55 సంవత్సరాలు రెండు కిడ్నీలు చెడిపోయి డయాలసిస్ మీద జీవిస్తుంది. కనీసం నడవలేని పరిస్థితిలో ఉంది. చికిత్సకు డబ్బులు లేని దుస్థితిలో ఉన్నారు.అలాగే స్థానిక లెనిన్ నగర్ కు చెందిన అన్వేష్ వయసు 25సంవత్సరాలు ప్రమాదవశాత్తు ఒక కాలు పూర్తిగా పోయి ఒకటే కాలు మీద జీవనం సాగిస్తున్నారు. అతను చికిత్స కి వెళ్దామంటే డబ్బులు లేని పరిస్థితిలో ఉన్నాడు.ఈ రెండు దీనగాథలు నీడ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్ గౌడ్ సహృదయ ఫౌండేషన్ యూఎస్ఏ ఫౌండర్ తాడివాక బిందు గారికి తెలపగా స్పందించి వెంటనే ఈ ఇద్దరి నిరుపేద పేషెంట్లకు చెరో 5000 రూపాయలు ఆర్థిక సాయం నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథి గౌరవ రామగుండం ఎమ్మెల్యే శ్రీ మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారి చేతుల మీదగా ఈరోజు క్యాంప్ ఆఫీసులో అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ నీడ సేవలు ప్రశంసనీయమని వీరి కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంటుందని నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి అందించడం వీరి గొప్పతనమని తెలిపారు. ప్రభుత్వపరంగా నీడ సంస్థ కీ తప్పకుండా గౌరవ%శీ% అందిస్తామని తెలిపారు. యూఎస్ఏ లో సహృదయ ఫౌండేషన్ స్టార్ట్ చేసి ప్రాంతాలకతీతంగా సేవలు చేస్తున్న బిందు తాడివాక గారికి అభినందనలు తెలిపారు. ఈ ప్రాంతానికి మరిన్ని సేవా కార్యక్రమాలు బిందు గారు చేయాలని వారి సేవలు అన్ని రాష్ట్రాలకీ విస్తరించాలని కోరుకున్నారు. తప్పకుండా నీడ కీ మా సహాయం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ఎండి ముస్తఫా, నాయకులు చుక్కల శ్రీనివాస్, దీటి బాలరాజు, తిప్పరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఐలు రాష్ట్ర మహిళా కన్వీనర్ గా మూడవసారి సీనియర్ న్యాయవాది శ్రీమతి చందాల శైలజ ఏకగ్రీవం



రామగుండం మండలం రిపోర్టర్–తిరుపతి, (శుభోదయం న్యూస్): అక్టోబర్ 26 ,27 రెండు రోజులపాటు ఖమ్మం పట్టణంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్( ఐలు) ఆధ్వర్యంలో మూడవ రాష్ట్రస్థాయి మహిళా కన్వెన్షన్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గోదావరిఖని మహిళ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖనికి చెందిన సీనియర్ న్యాయవాది చందాల శైలజ గారిని రాష్ట్ర మహిళా కన్వీనర్ గా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరి ఎన్నికకు గాను పెద్దపల్లి ఆల్ ఇండియా లాయర్ యూనియన్ ఐలు అధ్యక్షులు గోషిక ప్రకాష్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఉమర్ గోదావరిఖని పట్టణ కమిటీ అసంపల్లి రవి, జనరల్ సెక్రెటరీ రమాటెంకిశ్రీనివాస్,ఉపాధ్యక్షులు ఎరుకల ప్రదీప్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# గురుకులాల్లో సమస్యలను పరిష్కరించాలి

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్



రామగుండం మండలం రిపోర్టర్–తిరుపతి, (శుభోదయం న్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లోని సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్రంలో గురుకుల కళాశాలలో చదువుకునే పిల్లలకు సరైన విద్యతోపాటు క్రమశిక్షణ కూడా చాలా అవసరమని, పిల్లలకు ఉదయం 8గంటలకే పాఠశాల ప్రారంభం అవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సమయ మార్పు చేసి, 9గంటలకు పాఠశాలను ప్రారంభించాలని, మెస్ ఛార్జీలు తక్కువగా చెల్లించడం వల్ల పిల్లలకు నాణ్యమైన పోషకాలతో కూడిన ఆహారం లభించడం లేదని, మెస్ ఛార్జీలు పెంచి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రతి గురుకుల కళాశాలలో పూర్తి స్థాయిలో వార్డ్మెన్ లేని కారణంగా ఉపాధ్యాయులపై అధిక భారం పడుతుందని, దాని వల్ల విద్యార్థులకు అన్యాయం జరిగే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయిలో వార్డ్మెన్లను నియమించాలని, రాష్ట్ర వ్యాప్తంగా అనేక గురుకుల హాస్టల్స్లో సదుపాయాలు కొరవడి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, తెలంగాణ రాష్ట్రం గురుకుల కళాశాలలకు చాలా చోట్ల పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, మంచి నీటి సదుపాయం సరిగ్గా లేక, బోర్వెల్స్ ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కరెంట్ పోయిన సమయంలో విద్యార్థులు అవస్థలు వర్ణాతీతమని, జనరేటర్ సౌకర్యం కల్పించాలని, గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణి స్వయం గురుకుల కళాశాలలను సందర్శించాలని, వారు సందర్శిస్తే విద్యార్థులు పడుతున్న అనేక సమస్య వారి కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయని, ఇకనైనా ప్రభుత్వం గురుకుల కళాశాలలపై శ్రద్ధ వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గురుకుల కళాశాలల సిబ్బంది పూర్తి స్థాయిలో నమ్మకంతో ఉన్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు ఈ విషయాలపై దృష్టి సారించి ప్రత్యేక నిధులను కేటాయించి సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# పేదల బతుకులతో రాజకీయాలు చేయొద్దు రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి

## నిరాహార దీక్ష విరమణ



జిన్నారం(శుభోదయం న్యూస్):పేదల బతుకులతో రాజకీయాలు చేయవద్దంటూ రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారం మున్సిపాలిటీ కొత్త బస్టాండ్ ప్రాంగణంలో పేద ప్రజలకు మద్దతుగా మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, మాజీ వార్డు సభ్యులు భాస్కర్ చేపట్టిన నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ మేరకు పేద ప్రజలు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పిస్తూ దీక్షకు దిగిన నాయకులను మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డితో కలిసి నిమ్మరసం తాగించి విరమింప చేశారు. అనంతరం వి.వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా మున్సిపాలిటీలో హైడ్రా భయంతో పేద ప్రజలు తమ గృహాలను కోల్పోతామేమోనని భయాందోళన చెందుతున్నారు. మార్కింగ్ చేసిన గృహాలు హైడ్రా కూల్చివేస్తుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ క్రమంలోనే దీక్షకు దిగారని స్పష్టం చేశారు. బతుకుదెరువు నిమిత్తం 30 సంవత్సరాల క్రితమే వచ్చి నివసిస్తున్న పేదలకు తమను సంపూర్ణంగా అండగా ఉంటామన్నారు.



ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన పేద ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమన్నారు. అవసరమైతే న్యాయబద్ధంగా పోరాడటానికి కూడా సిద్ధమన్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు పేద ప్రజలకు చేస్తున్న అన్యాయాలను ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే పేదల బ్రతుకులతో ఆడుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాలు చేసుకోవాలంటే చాలా విషయాలు ఉన్నాయన్నారు. కానీ పేదల బతుకులు అడ్డంగా పెట్టుకొని రాజకీయాలు చేస్తే సహించేది లేదన్నారు. దీక్షలో పాల్గొన్న నాయకులకు, పేదలకు నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఫోన్లో మాట్లాడి భరోసా కల్పించారు. మంత్రులతో మాట్లాడి హైడ్రా రాకుండా చూస్తామని తెలిపారు. వారి సూచన మేరకు స్థానిక నాయకులు ఇచ్చిన నిమ్మరసాన్ని స్వీకరించి దీక్షను విరమించారు. ఏ ఒక్కరికి ఎటువంటి నష్టం జరగకుండా చూస్తామని స్థానిక నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, మాజీ వార్డ్ మెంబర్ టి.భాస్కర్,చంద్రారెడ్డి,వెంకటయ్య, రమేష్ రెడ్డి, బషీర్, దీననాథ్, లకన్ సింగ్, శ్రీనివాస్, తీవారీ, నవీన్, మహిళలు, ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు, పేద ప్రజలు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేకనే ఈ కుట్రలు : హరీష్ రావు



: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వారి కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు.జన్వాడ్ ఫామ్‌హౌస్ ఘటనపై స్పందించారు.మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బురదజల్లడంలో భాగంగానే కేటీఆర్ బావమరిదిపై రాజ్‌పాకలపై డ్రగ్స్ కేసంటూ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు ఇది పరాకాష్ట. ప్రజల దృష్టి మళ్లించేందుకు సృష్టించేందుకే జన్వాడ ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ పార్టీలు జరిగాయంటూ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు చేస్తోంది.రాజ్ పాకాల నివాసంలో ఫ్యామిలీ ఫంక్షన్ ఉన్నదని ముందుగానే ప్రభుత్వ పెద్దలకు తెలుసు. గత రెండు రోజుల నుంచి రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం శని, ఆదివారాల్లో బాంబులు పేలుతాయని అనడం, చెప్పినట్లుగానే ఇళ్లపై దాడులు చేయడం చూస్తే, ముందస్తు ప్రణాళికగా ఇది ప్రభుత్వం రూపొందించిన స్కెచ్ అని స్పష్టం అవుతోంది. ఫ్యామిలీ ఫంక్షన్‌పై దాడిచేసి దాన్ని రేవ్ పార్టీగా చిత్రీకరించే ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.వృద్ధులు, చిన్నపిల్లలు, భార్యాభర్తలు ఉన్న ఫ్యామిలీ ఫంక్షన్‌ను డ్రగ్స్ పార్టీగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. కేటీఆర్, ఆయన సతీమణి గానీ ఆ ఫ్యామిలీ ఫంక్షన్‌కి వెళ్లకపోయినా వెళ్లినట్టు చిత్రీకరించడం దారుణం, కేటీఆర్ వ్యక్తిత్వాన్ని, ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేయడం రాజకీయ కక్ష సాధింపు చర్య తప్ప మరేమీ కాదు.పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ ఒత్తిళ్లకు లొంగవద్దని, నిజాయితీగా ఉన్నది ఉన్నట్టు చెప్పాలని, వ్యవస్థపై అపనమ్మకం కలిగేలా ప్రవర్తించవద్దని నా విజప్తి.రోజురోజుకు ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత నుంచి దృష్టిమళ్లించేందుకే ఈ డ్రామా ఆడుతున్నారు. రాజకీయాల్లో నేరుగా ఎదుర్కోలేక కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకొని చీప్ పాలిటిక్స్ చేయడం మానుకోవాలని హెచ్చరిస్తున్నాను.

# పుట్టిన రోజు వేడుకలలో జిల్లా అధ్యక్షులు, భవిష్యత్తు బాగుండాలని ఆశీస్సులు,



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం భాకరాపేట నందు తుర్ర ప్రభాకర్ నాయుడు , మౌనిక దంపతుల కుమారుడు దీక్షిత్ నాయుడు మొదటి పుట్టిన రోజు వేడుకలలో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. శనివారం సాయంత్రం జరిగిన వేడుకలలో ఆయన పాల్గొని చిన్నారి భవిష్యత్తు బాగుండాలని,భవిష్యత్తు లో గొప్ప స్థితి కి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ బిడ్డను ఆశీర్వదించేందుకు వచ్చిన పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని, ఎంతో మంచి మనిషి, ఎంతోమందికి విద్యార్థులు నేర్పుతున్న విద్యాసంస్థలకు అధినేతగా ఉన్న చమర్తి జగన్మోహన్ రాజు ఆశీర్వాదంతో తమ బిడ్డ భవిష్యత్తులో గొప్ప స్థానంలో ఉంటారని తమకు నమ్మకం ఉందని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్, దశరథ రామానాయుడు,రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, ఎక్స్ జెడ్పిటిసి చలమయ్య యాదవ్ రాష్ట్ర మాజీ కల్లుగీత డైరెక్టర్ కొమర నరసయ్య, సుబ్రహ్మణ్యం నాయుడు, శ్రీనివాసరాజు, పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగం నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ, నరసింహారెడ్డి,మామిడి సుబ్బారెడ్డి, మాజీ సింగల్ విండో డైరెక్టర్ బాల్రెడ్డి, డాక్టర్ వీరభద్రుడు, పాలకొండయ్య యాదవ్,గాలి సుబ్బయ్య యాదవ్,కృష్ణ యాదవ్, శ్రీహరి, భాకరాపేట యూత్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# టిడిపి సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా... టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు....



తుగ్గలి మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ సభ్యత్వంఉందంటే కార్యకర్తలకు ఒక ధైర్యం, ఒక భరోసా ఉంటుందని టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు అన్నారు.ఆదివారం మండలం పరిధిలోని నుసురాళ్ల లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రస్థాయిలోనే అగ్రగామిగా ఉండాలన్నారు.అందుకు అందరు కష్టపడి చేయాలన్నారు.ఎన్టీఆర్ తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీని ముందుకు తీసుకువెళుతూ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. ఇప్పటికి 70 లక్షల సభ్యత్వంతో తెలుగుదేశం పార్టీ బలమైన పార్టీగా ఎదిగిందన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు రామాంజినేయులు, మహేష్ గౌడ్, దేవదాస్, మునేశ్వర గౌడ్, నల్లగుండ్ల రవి కుమార్, ప్రతాప్ యాదవ్, వెంకట రాముదు,మహేంద్ర,టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వాలెంటీర్ల ధర్నా.....



తుగ్గలి మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): న్యాయం కావాలి, న్యాయం గెలవాలని అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో తుగ్గలి మండలంలోని వలంటరీలను కొనసాగించాలని కోరుతూ పత్తికొండ లో వలింటర్స్ తో ధర్నా చేపడుతున్నట్లు తుగ్గలి మండల కార్యదర్శి, అధ్యక్షులు వినోదు, చిరంజీవి ఆదివారం ఒక ప్రకటనలో తెలపడం జరిగింది. నేడు పత్తికొండలో జరగబోయే వలంటీర్ల ర్యాలీ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఇంటర్మీడియట్ కళాశాల నుండి ఆర్ డి ఓ ఆఫీస్ దగ్గరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వాలంటరీ అసోసియేషన్ ఏఐవైఎఫ్ అనుబంధ సంఘం తెలిపారు. నియోజకవర్గం వర్గం లో వలెంటర్లు పాల్గొని సమస్యలు ప్రభుత్వం ద్రుష్టి కి తీసికెళ్లాలని వారు కోరారు.

# నేడు మారెళ్ళ గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం...

## టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు...



తుగ్గలి మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని మారెళ్ళ గ్రామంలో సోమవారం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పత్తికొండ శాసనసభ్యులు కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు తుగ్గలి మండల టీడీపీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు ఆధ్వర్యంలో గ్రామ టీడీపీ నాయకుల సమక్షంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు తెలియజేశారు. ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు సభ్యత్వాన్ని నమోదు చేసుకుని పార్టీకు గుర్తింపు తీసుకురావాలని మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు తెలియజేశారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుగ్గలి మండల టీడీపీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు తెలియజేశారు.

# డాక్టర్ ఉగ్ర ఆదేశాలతో స్మశాన వాటికలో చిల్ల చెట్లను తొలగించిన టిడిపి నాయకులు





ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని కనిగిరి రోడ్డు నందుగల స్మశాన వాటిక లో చిల్ల చెట్లను తొలగించి శుభ్రం చేయాలని కనిగిరి శాసనసభ్యులు స్థానిక టిడిపి నాయకులకు ఆదేశాలు జారీ చేయడంతో వాయువేగంతో స్పందించిన స్థానిక నాయకులు జెసిబి, కూలీల సహాయంతో స్మశాన వాటికను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు నాడు (వైసిపి)నేడు (టిడిపి) ప్రభుత్వాల పనితీరు స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. ఒక్కరోజు వ్యవధిలోనే పని పూర్తి చేసిన స్థానిక నాయకులను డాక్టర్ ఉగ్ర అభినందించారు.

# విజయవాడ-విశాఖపట్నం విమాన సర్వీసులు ప్రారంభించిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



స్టేట్ బ్యూరో - కోటేశ్వరావు ( శుభోదయం న్యూస్):శ్రీకాకుళం :ప్రజా రాజధాని అమరావతి - ఆర్థిక రాజధాని విశాఖపట్నం మధ్య అనుసంధానాన్ని మరింత పెంచడం ఆనందంగా ఉందని కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఆదివారం విశాఖపట్నం విమానాశ్రయం లో రెండు విమానాలను ఆయన ప్రారంభించారు. కొత్తగా 2 విమాన సర్వీసులు అందుబాటులోకి తీసుకు వస్తున్నామని, ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ ఉదయం 9.35 గంటలకు విశాఖపట్నంలో ప్రారంభమై, 10.35 గంటలకు విజయవాడ చేరుకుంటుందని వివరించారు. తిరుగు ప్రయాణంలో రాత్రి 7.55 గంటలకు బయలుదేరి, 21.00 గంటలకు విశాఖ చేరుతుందన్నారు. అలాగే ఇండిగో సర్వీసు రోజూ రాత్రి 19.15 గంటలకు విజయవాడ లో బయలుదేరి, 20.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుందని, తిరుగు ప్రయాణంలో 20.45 గంటలకు బయలుదేరి 21.50 గంటలకు వైజాగ్ కు చేరుకుంటుందని పేర్కొన్నారు.ఈ అనుసంధానం వల్లన ప్రజా రవాణా, రాష్ట్ర ఆర్థిక ప్రగతి దోహద పడుతుందని ఆశిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ప్రాంత ప్రజలు విమాన సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, విశాఖపట్నం పశ్చిమ శాసనసభ్యులు పివిజిఆర్ నాయుడు (గనబాబు), ముఖ్య నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ): శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని పెనుకొండ లోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు అనారోగ్య బాధితుల బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రులలో చికిత్స తీసుకొని నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి అండగా ఉంటాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు మంజూర అవ్వగా మంత్రి సవితమ్మ చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గం నుండి నిజప్ప గారి మైలారప్పకు రూ.15,000, ఈశ్వరమ్మకు రూ25,000 దీపిక కు రూ20,000 పెద్దన్న కు, రూ 87,709 రూపాయలు మహబూబాషాకు 16,670



రూపాయలు నాగభూషణకు రూ1,53,290 రూపాయలు కళావతి కి రూ20,000 సుకన్య కు ఒక 1,67,727 రూపాయలు చెక్కులను 8 మందికి 505,396 రూ. ల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులని క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ గారు.ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం నిరు పేదలకు అండగాముఖ్యమంత్రి సహాయనిది పథకం నియోజకవర్గ ప్రజలు అత్యవసర వేళల్లో ఎవరైనా ప్రయివేటు ఆసుపత్రి లో చికిత్స తీసుకుంటే సంబందీత బిల్లులను పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో కి దరఖాస్తు చేసుకోవాలని వారికి వీలయినంత సహాయాన్ని ప్రభుత్వం నుండి అందిస్తామని తెలియజేసారు.ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములుయాదవ్ , మండల రూరల్ కన్వీనర్ సిద్దయ్య టిడిపి నాయకులు కేశవయ్య,రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు, మాధవనాయుడు,పెద్దన్న,లక్ష్మినారాయణరెడ్డి,వెంకటగిరిపాల్యం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత నమోదు కార్యక్రమం జోరుగా పాల్గొన్న మహిళలు



తనకల్లు (శుభోదయం న్యూస్ ): సత్య సాయి జిల్లా కదిరి నియోజవర్గం శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ సూచనల మేరకు బాలసముద్రం పంచాయతీలో బూత్ కన్వీనర్ సుబ్బయ్య , బాబ్జాన్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరి దగ్గర వంద రూపాయలు తీసుకొని సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా ఉంటుందనీ, సహజ మరణం అయితే మట్టి ఖర్చులకు తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు ఇస్తారు .యాక్సిడెంట్ అయితే రెండు లక్షల రూపాయలు. ఈ ఆక్సిడెంట్ లో మరణిస్తే 5 లక్షల రూపాయలు ఇచ్చే విధంగా తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2 లక్ష రూపాయలు ఉన్న బీమాను ఐదు లక్షల రూపాయలు చేయడం జరిగినది. ఇది తెలిసిన ప్రజలు సభ్యత నమోదు



చేసుకోవడానికి మహిళలు ఎక్కువగా ముందుకు వచ్చి నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణం, క్లస్టర్ ఇంచార్జ్ మల్లికార్జున, ఆపరేటర్లు అజయ్ కుమార్ హరి బూత్ కన్వీనర్లు సుబ్బయ్య బాబ్జాన్ వెంకటరమణ వేణుగోపాల్ నాయుడువాల్మీకి అశోక్ మీ రాశి వేమ నారాయణ కోరే మహేష్ కిషోర్ కుమార్ గౌడ్ కోరే గణేష్ తిమ్మరాజు నాగార్జున వెంకటేష్ భాస్కర్ నాయక్ రామానుజన్ నాయక్ మస్తాన్ వెంకటరమణ విశ్వనాధ్అంజి యశోదమ్మ శంకరమ్మ నారాయణమ్మ సుశీలమ్మ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# త్రాగునీటి బావిని శుభ్రం చేపించిన టిడిపి నాయకులు



సింగరాయకొండ, మండలం రిపోర్టర్ -పసుమర్తి జాలయ్య, (శుభోదయం న్యూస్): బింగినపల్లి పంచాయతీ పరిధిలోని పెద్దన్నపాలెంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా త్రాగునీటి బావి పూర్తిగా కలుషితమైన నీటితో నిండిపోయింది. ఆదివారం బింగినపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో త్రాగునీటి బావిలోని కలుషిత నీటిని మొత్తాన్ని మోటార్ సహాయంతో బయటకు పంపించి బ్లీచింగ్ పౌడర్ తో శు భ్రపరిచారు.

# లేపాక్షి ఫౌండేషన్ ఆవిష్కరణ

## సాహిత్యం సమాజ గతిని మార్చాలి - కళారత్న పొట్లూరి హరికృష్ణ



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ): సాహిత్యం సమాజ గతిని మార్చాలని కళా రత్న పొట్లూరి హరికృష్ణ తెలిపారు. సమాజ అభ్యున్నతికి లేపాక్షి ఫౌండేషన్ పాటుపడుతుంది వడ్డి సుధాకర్ తెలిపారు.ఉమ్మడి అనంతపురం జిల్లా యువకవులు వడ్డి సుధాకర్, అనిల్ కుమార్, జి అశోక్ కుమార్, డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న లేపాక్షి ఫౌండేషన్ ఆవిష్కరణ ఉత్సవం ఆదివారం అట్టహాసంగా విజయవాడలోని విజయవాడ బుక్ ఫెస్టివల్స్ సొసైటీ నందు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జానపద కళల తొలి అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ హాజరై సంస్థను ఆవిష్కరించగా అతిథులుగా గోళ్ల నారాయణరావు , మద్దుల విజయలక్ష్మి పాల్గొన్నారు.సుధాకర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో లేపాక్షి ఫౌండేషన్ తరపున అనేక సాహిత్య , సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కవులు రచయితలు సాహితీ మిత్రులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# టిడిపిలో ప్రతికార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుంది సభ్యత్వ నమోదును ప్రారభించిన మంత్రి సవితమ్మ



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్): దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీల్లో లేనివిధంగా టిడిపి లో క్రియాశీలక కార్యకర్తల కు గుర్తింపు ఎల్లప్పుడూ వుంటుందని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. పెనుకొండ నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం మంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గం టిడిపి కి కంచు కోట గా పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ టిడిపి సభ్యత్వ నమోదు లో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. నా గెలుపు ఫలితాల వెనక కార్యకర్తల కష్టం వుందన్నారు. సుశిక్షితులైన కార్యకర్తలే తనకు ఆస్తి పాస్తులని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు అవగాహన కల్పించాలని కోరారు. సభ్యత్వం రికార్డు స్థాయి లో వుండాలని ఆకాంక్షించారు.నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, 100 రూపాయలతో రెండు



సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు రూపాయలు కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుందని మంత్రి సవితమ్మ తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలకు అభిమానులు, సానుభూతిపరులకు పార్టీ సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. టిడిపి సభ్యుల సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట అంజినప్ప, పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్, టిడిపి నాయకులు సూర్యనారాయణ, శ్రీనివాసులు, త్రివేంద్ర, నరసింహులు, టైలర్ ఆంజనేయులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా యాడికిలో రక్తదాన శిబిరం ఏర్పాటు

## యాడికి యుపిఎస్ సిఐ ఎం.ఈరన్న



యాడికి అక్టోబర్ 25 మండల రిపోర్టర్ - బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్ ): పోలీస్ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా 28వ తేదీ సోమవారం యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి వద్ద యాడికి యుపిఎస్ సిఐ ఎం ఈరన్న మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు సేవా బ్లడ్ సెంటర్ తాడిపత్రి వారి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఈ రక్తదాన శిబిరంలో 18 నుంచి 60 ఏళ్ల వయసు ఆరోగ్యవంతులు యువతి, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ రక్తదాన కార్యక్రమంలో సేకరించిన రక్తాన్ని గర్భిణీ స్త్రీలకు మరియు ఆక్సిడెంట్ మరియు క్యాన్సర్ పేషెంట్లకు రక్తహీనతతో బాధపడుతున్న పేషెంట్లకు అందించడం జరుగుతుంది.. తాడిపత్రి పరిసర ప్రాంతాలలో ఉన్న తలసీమియా పిల్లలు ఎవరైనా ఉంటే సేవ బ్లడ్ సెంటర్ నందు తలసేమియా మరియు సికిల్ ఎనీమియా పిల్లలకు ఉచితంగా రక్తం అందించడం జరుగుతుంది. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనదలచిన వారు సంప్రదించవలసిన నంబర్లు 9177615997 ,9912099782, 8686808333, 8885888762

# టీమ్ ఇండియా నిరుత్సాహపడకండి యావత్ దేశం మీ వెనుకాలే వున్నది





హైదరాబాద్, (శుభోదయం న్యూస్ ): క్రికెట్ లో టెస్ట్ మ్యాచ్‌లో వరుసగా 18 విజయాలు తరువాత వచ్చే ఓటమి ఎవరికైనా బాధ కల్గిస్తుంది. ఈ 18 విజయాల వెనుకాల ఎన్నో కథలు, మరిన్నో పాఠాలు నేర్చుకున్నాము. భారతీయాలందరి రక్తంలో మూడు అంశాలు కలిసిపోయివున్నాయి. అవి సినిమాలు, క్రికెట్ మరియు రాజకీయాలు. మనమందరం ఈ 18 విజయాలు చేసిన తరువాత , ఓటమి ని అంగీకరించటం కొద్దిగా కష్టం.నవంబర్ 1 నుంచి ముంబయి లో ఆఖరి టెస్ట్ మ్యాచ్ మొదలువుతుంది దానిలో గెలుపు ఆవకాశాలు కొద్దిగా కష్టమే. ఏందుకంటే, అవతలి టీం న్యూజిలాండ్ మన మీద గెలవటానికి మంచి వ్యూహంతో వచ్చింది. ఆ వ్యూహం ఏమిటో మన మాజీ ఎమ్ పి మరియు ప్రస్తుత కోచ్ గారికి తెలియాలి . ఏది ఆయినా మనమందరం మన టీం ఇండియా కి పోత్స్ హం ఇవ్వాలి మరియు టీం ఇండియా సభ్యులు యొక్క ప్రయత్నాన్ని గుర్తించండి. ఓటమి తర్వాత జట్టును ప్రేరేపించడానికి మొదటి అడుగు వారు ఆటలో పడిన కష్టాన్ని గుర్తించడం. తరచుగా, ఆటగాళ్ళు ఓటమితో మాత్రమే నిరాశ చెందుతారు, కానీ వారి ప్రయత్నాలు ప్రశంసించబడలేదని వారు భావిస్తారు. వారు ఇప్పటికీ గౌరవించబడుతున్నారని మరియు ప్రశంసించబడుతున్నారని తెలియాలి.

### నష్ట నివారణ చర్యలు :

ఒక నష్టం, నిరుత్సాహపరిచినప్పటికీ, తప్పు జరిగిన వాటిపై దృష్టి పెట్టే బదులు, నేర్చుకోగలవాటిని ప్రతిబింబించేలా బృందానికి మార్గనిర్దేశం చేయండి. ఇది జట్టు బాగా ప్రదర్శించిన ఆట యొక్క అంశాలను, అలాగే అభివృద్ధి అవసరమయ్యే ప్రాంతాలను చర్చించడాన్ని కలిగి ఉంటుంది. నిర్మాణాత్మక ఫీడ్‌బ్యాక్ దృష్టిని స్వీయ-నింద ??నుండి స్వీయ-అభివృద్ధికి మార్చగలదు, వారు నేర్చుకున్న వాటిని వర్తింపజేసే అవకాశంగా తదుపరి గేమ్ కోసం ఎదురుచూసేలా ఆటగాళ్లను ప్రోత్సహిస్తుంది. జట్టు ఐక్యత ఎంత బలంగా ఉందో ఓటములు తరచుగా వెల్లడిస్తాయి. ఈ క్షణం జట్టులో బంధాలను బలోపేతం చేయడానికి ఒక అవకాశం. కోచ్‌లు మరియు టీమ్ లీడర్‌లు టీమ్-బిల్డింగ్ యాక్టివిటీలను నిర్వహించవచ్చు లేదా ప్లేయర్‌లు వారి ఆలోచనలు మరియు భావాలను పంచుకోవడానికి ఫోరమ్‌ను తెరవవచ్చు. సహచరులు ఒకరికొకరు మద్దతు ఇచ్చినప్పుడు, వారు స్థితిస్థాపకత, విశ్వాసం మరియు స్నేహం కోసం బలమైన పునాదిని నిర్మిస్తారు, జట్టు ఒక కుటుంబంలా భావించే వాతావరణాన్ని సృష్టించండి.గతం గురించి ఆలోచించకుండా, జట్టు దృష్టిని భవిష్యత్తు వైపు మళ్లించండి. కలిసి, బృందం పని చేయగల కొత్త లక్ష్యాలను నిర్దేశించుకోండి. ఈ లక్ష్యాలు నిర్దిష్ట నైపుణ్యాలను మెరుగుపరచడం నుండి, ఫీల్డ్‌లో మెరుగైన కమ్యూనికేషన్ లేదా బలోపేతం కావాల్సిన సాంకేతిక రంగాలను మెరుగుపరచడం వంటివి ఉంటాయి. స్వల్పకాలిక, సాధించగల లక్ష్యాలను నిర్దేశించడం వలన జట్టు పురోగతి యొక్క అనుభూతిని పొందడంలో సహాయపడుతుంది, గెలుపు-ఓటమి కాలమ్‌కు మించి కష్టపడటానికి వారికి ఏదైనా ఇస్తుంది. ఓటమి జట్టును నిర్వచించదు, వృద్ధి చేస్తుంది. గేమ్‌లో చిన్న విజయాలు మరియు వ్యక్తిగత బెస్ట్‌లను జరుపుకోండి. బహుశా ఒక ఆటగాడు గణనీయమైన మెరుగుదలలు చేసి ఉండవచ్చు లేదా జట్టు బలమైన రక్షణను చూపించింది. ఈ చిన్న విజయాలను అంగీకరించడం ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పెంపొందించడంలో సహాయపడుతుంది మరియు ప్రతి అడుగు మొత్తం విజయానికి దోహదపడటంతో పాటు పురోగతి అనేది ఒక ప్రయాణం అని జట్టుకు గుర్తు చేస్తుంది.నాయకులు నష్టాలను వైఫల్యాల కంటే తాత్కాలిక ఎదురుదెబ్బలుగా రూపొందించడం ద్వారా వృద్ధి ఆలోచనను ప్రేరేపించగలరు. సవాళ్లను మెరుగుపరచడానికి అవకాశాలుగా చూడడానికి ఆటగాళ్లను ప్రోత్సహించండి. ఎదుగుదల మనస్తత్వం ఆటగాళ్ళు తమను తాము నిరంతరం అభివృద్ధి చెందుతున్నట్లు చూసేలా చేస్తుంది, వారి అభివృద్ధిలో స్థితిస్థాపకతను సహజంగా చేస్తుంది.ప్రసిద్ధ జట్లు లేదా ఓటములను ఎదుర్కొన్న అథ్లెట్ల కథనాలను షేర్ చేయండి. పట్టుదల యొక్క ఉదాహరణలు చాలా ప్రేరేపిస్తాయి. ఇతరులు ఇలాంటి పరిస్థితులను అనుభవించారని మరియు అధిగమించారని తెలుసుకోవడం ధైర్యాన్ని పెంచుతుంది, వారు కట్టుబడి ఉండి కష్టపడి పనిచేసినప్పుడు సాధ్యమయ్యే వాటి గురించి ఒక దృష్టిని అందిస్తుంది.నష్టాల మధ్య, ఆటగాళ్ళు తమను ఆటకు తీసుకువచ్చిన అభిరుచిని కోల్పోవడం చాలా సులభం. ఫలితంతో సంబంధం లేకుండా, క్రీడలోనే వారు పొందే ఆనందాన్ని మరియు ఆడే థ్రిల్‌ను జట్టుకు గుర్తు చేయండి. ఆటగాళ్ళు తమ ఆటపై ఉన్న ప్రేమతో మళ్లీ కనెక్ట్ అయినప్పుడు, వారు విజయానికి కృషి చేయడం కొనసాగించడానికి సానుకూల దృక్పథాన్ని మరియు ప్రేరణను తిరిగి పొందుతారు.ఓడిపోతే ఆటగాళ్లు తమ సామర్థ్యాలను అనుమానించవచ్చు. నాయకులు జట్టు సామర్థ్యంపై తమ నమ్మకాన్ని పునరుద్ఘాటించాలి. భవిష్యత్తులో జరిగే మ్యాచ్‌లలో ఎదగడానికి, మెరుగుపరచడానికి మరియు విజయం సాధించడానికి వారికి ఏమి అవసరమో మీ విశ్వాసాన్ని పంచుకోండి. ఈ నమ్మకం మరియు విశ్వాసం శక్తివంతమైన ప్రేరేపకులుగా పనిచేస్తాయి, ముఖ్యంగా ఆటగాళ్ళు నిరాశకు గురైనప్పుడు.అంతిమంగా, ఓటములు విజయం వైపు ప్రయాణంలో ఒక భాగం మాత్రమే, మరియు సరైన విధానంతో, ప్రతి ఓటమి జట్టును గొప్పతనానికి ఒక అడుగు దగ్గరగా తీసుకువస్తుంది అనటంలో ఎటువంటి సందేహం లేదు . (వ్యాసకర్త : డాక్టర్ జిఎన్ఆర్ ప్రసాద్, హైదరాబాద్)

## కార్డెన్ సర్చ్ నిర్వహించిన రూరల్ పోలీసులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ ప్రభాకర్, రూరల్ ఎస్సై శ్రీనివాసులు, సిబ్బందితో కలిసి మండల పరిధిలోని ఓబుల నాయన పల్లి, ఓబుల నాయని పల్లి తండాలలో కార్డెన్ సెర్చ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సారా అమ్మే వాళ్ళ ఇంటింటిని పరిశీలించి ఊరి బయట గల కంప చెట్లలో గల సుమారు 50 లీటర్ల ఊటను ధ్వంసం చేశారు. అనంతరం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి చట్టాలపై అవగాహన కల్పించారు. గొడవలకు దూరంగా ఉండాలని మద్యానికి బానిస కాకూడదని ఎవరైనా నాటు సారా తయారు చేసిన లేదా అమ్మిన మాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేరుని గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన.... మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని ఏలుకుంట్ల గ్రామానికి చెందిన సర్పంచ్ కుమారుడైన దామోదర్ ఈనెల 25వ తేదీన ట్రాక్టర్ బోల్తాపడి మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. ఈ సమాచారాన్ని అందుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధర్మవరం లోని ఏలుకుంట్ల చేరుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి తన సంతాపమును తెలియజేశారు. మీ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అన్ని విధాలుగా తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం ఆ కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారు అందించారు.

## టిడిపి సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్) : టిడిపి సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని పెనుకొండ పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ తెలిపారు. ఆదివారం పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని ఒకటో వార్డు ఇస్లాపురం నందు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అని టిడిపిలో సభ్యత్వం పొందితే వారి జీవితానికి ఒక భరోసాని తెలిపారు. నియోజకవర్గంలో సభ్యత నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోందని తెలిపారు, టిడిపి సభ్యత్వం పొందితే ఇన్సూరెన్స్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గీత హనుమంతు, టిడిపి నాయకులు, హనుమన్న శ్రీరాములు, శ్రీహరి, మంగాపురం నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఓసిపి-1 గోల్డెన్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న.....

ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్

తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్




రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్): ఆదివారం రోజున స్థానిక ఆర్జీ-3 ఏరియా ఓసిపి-1 విజవంతంగా 50 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓసిపి-1 యందు ఏర్పాటు చేసిన గోల్డెన్ జూబ్లీ కార్యక్రమంలో సంస్థ సీఎండీ శ్రీ బలరాం నాయక్ ఐ ఆర్ఎస్ , రామగుండం శాసన సభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ , డైరెక్టర్ పి పి%ఽ% పా శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి గార్లతో పాల్గొని ప్రసంగించిన జనక్ ప్రసాద్ గారు వారు మాట్లాడుతూ సింగరేణి లోనే ఓసిపి -1 మొదటి ఓపెన్ కాస్ట్ అని దానిని అప్పటి ముఖ్య మంత్రి వర్యులు వెంగల్ రావ్ గారు ప్రారంభించారని తదుపరి ఎన్టీఆర్ గారు పృథ్వి బంజన్ యంత్రం ప్రారంభించి



అనేక ఏళ్ళు అద్భుతంగా సింగరేణి ఉత్పత్తి లో మంచి పాత్ర పోషించిందని ఇప్పుడు ఉన్న సీఎండీ శ్రీ బలరాం నాయక్ ఐఆర్ఎస్ గారు కార్మిక పక్షపాతి అని వారి ఆధ్వర్యంలో ఇంకా కొత్త బ్లాక్ లు మరియు నూతన ఓపెన్ కాస్ట్ లు తీసుకువచ్చి 70.2 నుండి 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. దానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు , ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు , ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీ శ్రీధర్ బాబు గారు పూర్తి సహకారం ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు , అధికారాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి ఓసిఎం -1 గోల్డెన్ జూబ్లీ సందర్భంగా జెండా ఆవిష్కరణ

రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

-సింఎండీ శ్రీ బలరాం నాయక్.




రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్): ఆర్.జి.ఓ.సి యం-1 ఉపరితల గాని ప్రారంభమై నేటికి 50 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారు ఏర్పాటు చేసిన గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని జండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఐటీ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి నాయత్వంలో గోదావరిఖని నగరాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గారు చెప్పారు. సింగరేణి సంస్థ ద్వారా ఇక్కడ దాదాపుగా ఒక లక్ష మంది కార్మికులు ప్రత్యక్షంగా పరోక్షంగా గాని ఉపాధి పొందడం జరుగుతుంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి గౌరవనీయులైనబట్టి



విక్రమార్క, ఇటీవల సింగరేణి కార్మికుల దసరా బోనస్ ప్రకటించి సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం అండదండలు అందించిన తరుణంలో సింగరేణి కార్మికుల వంతుగా అసెంబ్లీకి నన్ను పంపించిన నా సింగరేణి కార్మికుల జీవితంలో సంతోషాలనింపడానికి నా వంతుగా ప్రయత్నాలు ఎప్పటికప్పుడు చేస్తూనే ఉంటానని తెలిపారు.

## బిఆర్ యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటి పై దౌర్జన్యంగా దాడి చేయడం ఖండిస్తున్నాం

జిన్నారం వెంకటేషం గౌడ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



జిన్నారం: (శుభోదయం న్యూస్):బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటిపై దౌర్జన్యంగా దాడి చేయడం కేటీఆర్ ను అరెస్టు చేయడం కారణం, వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారు.ప్రతిపక్ష పార్టీ నేత ఇంటిపై పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు.ఎక్కడ ఎదో జరిగితే అది కేటీఆర్ కి ఎం సంబంధంరేవంత్ సోదరులపై చాలా ఆరోపణలు వస్తున్నాయి.రేవంత్ సోదరుల ఇళ్ళ పై పోలీసులకు ఇలాగే దౌర్జన్యంచేసే దమ్ముందాస్వయంగా పోలీసులే రేవంత్ తమ్ముడితో సెటిల్ చేసుకోమ్మని బాధితులకు చెబుతున్నారు.కాంగ్రెస్ , బీజేపీ కలిసి ఆడుతున్న నాటకంపై నుండి మోడీ , ఆదానీలే రేవంత్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారునిజామ్ కాలంలో కూడా ఇంతలా దుర్మార్గంగా పనిచేయలేదు చిల్లర దాదులు మమ్మల్ని బయపెట్టలేవుమాకు అరెస్టులు కొత్త కాదు ఎఫ్ ఐ ఆర్ సెర్చ్ వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారుప్రభుత్వ వైఫల్యాలతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకే ఇలాంటి దాడులుప్రతిపక్ష నేతగా ప్రజల్లో కేటీఆర్ కి వస్తున్న ఆదరణ తట్టుకోలేకే దాడులువరదల సందర్భంగా భౌతిక దాడులు చేస్తేనే ఎం కాలేదని ఇప్పుడు పోలీసులను వాడుతున్నారుప్రజా గొంతుకైన కేటీఆర్ కి సమాధానం చెప్పలేక చిల్లర వేషాలుపొంగులేటి ఇంట్లో విదేశీ వాచీల వ్యవహారం ఎటుపోయిందిమంత్రుల ఇళ్ళల్లో సోదా చేస్తే మీరనుకున్నయి దొరుకుతాయి.ఎన్ని కుట్రలు చేసినా మా ప్రజాపోరాటం ఆగదు ప్రజలే కేటీఆర్ ని రక్షించుకుంటారు సెక్యూరిటీ లేకుండా వస్తే కేటీఆర్ రేవంత్ చేరిష్మా తెలుస్తుంది.తెలంగాణలో గృహ ప్రవేశానికి దావత్ లు జరగడం సర్వ సాధారణంమంత్రులే పట్టపగలు తాగి తిరుగుతున్నారు వారికి పరీక్షలు చేస్తారా..లేనివి ఉన్నట్టు సృష్టించి కేసులు బనాయించాలని చూస్తున్నారు మీరు ఎంత దుర్మార్గానికి దిగజారినా కేటీఆర్ ఇమేజ్ పెరుగుతుంది తప్ప తగ్గదు.కార్పొరేట్లకు దోచే కుట్రను దారిమరల్చేందుకే ఇదంతాచట్ట పరిధిలో పనిచేయకపోతే డీజీపీ సమాధానం చెప్పాల్సి ఉంటుందితప్పకుండా తగిన మూల్యం తప్పదుకాంగ్రెస్ చెప్పినట్లు కాకుండా పోలీసులంతా చట్ట పరిధిలో పనిచేయండి.రౌడీల్లాగా చట్టవిరుద్ధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారు.

## -జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల 1995-96 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) స్థానిక జనగామ జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల 1995-96 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం రోజున జనగామ గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థులు సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు కలుసుకొని పాఠశాల లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మౌలిక వసతుల గురించి పూర్వ విద్యార్థులు చర్చించడం జరిగింది. మరియు పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా హాజరై పాఠశాలలో తిరిగిన మధురానుభూతులను గుర్తుచేసు కొన్నారు. భవిష్యత్తులోపాఠశాల అభివృద్ధికై తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని చెప్పడం జరిగింది. మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అన్న అన్నట్టు తమ గురువులను.. సన్మానించి గురువులతో ఉన్నటువంటి శిష్యుడి విజ్ఞతలను 1995 1996 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన ఈ పూర్వ విద్యార్థు లు సమ్మేళనంలో కనబరిచారు.

## గాలి పోచమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న మాజీ ఎంపీపీ ధమ్మగౌని రవీందర్ గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి



జిన్నారం: (శుభోదయం న్యూస్):జిన్నారం మండలం పెద్దమ్మ గూడెం గ్రామంలో నిర్వహించిన శ్రీ గాలి పోచమ్మ అమ్మవారి జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న జిన్నారం మండల మాజీ ఎంపీపీ దమ్మ గౌని రవీందర్ గౌడ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ రావు గుమ్మడిదల మండలం మాజీ ఎంపీటీసీలు మద్ది ప్రతాప్ రెడ్డి గోవర్ధన్ గౌడ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం పెద్దమ్మ గూడెం గ్రామ ప్రజల పైన ఎల్లప్పుడూ ఉండాలని, పాడి పశువులను చల్లంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ గూడెం గ్రామ పెద్దలు,అక్కలు,చెల్లెలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ పోస్టర్ ను ఆవిష్కరించిన పోకల నాగయ్య



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్): గోదావరిఖనిలో స్థానిక అమరవీరుల స్థూపం దగ్గర పట్టభద్రుల ఎమ్మెల్సీ అవగాహన పోస్టర్ ను మరియు ఆన్లైన్ ఆప్ లో రిజిస్టర్ చేసుకొనుటకు ఈ నంబరుకు 8919042064 మిస్డ్ కాల్ ఇవ్వండి సభ్యత్వం చేసుకోండి. ప్రతి ఒక్క పట్టభద్రులు నిరుద్యోగ యువతీ యువకులు అవకాశాన్ని చేజార్చుకోకండి ఇది అత్యుత్తమైనటువంటి విలువ గల ఓటు దీని అందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ను పేరుపేరునా పోకల నాగయ్య వేడుకున్నారు. స్వతంత్ర అభ్యర్థికి వివిధ యూనియన్ల మద్దతు కూడా లభిస్తుందని అందరి మద్దతుతో ముందంజలో ఉంటానని, జిల్లా స్థాయిలో నిరుద్యోగ యువతతో ,గ్రాడ్యుయేట్స్ తో సమావేశం నిర్వహిస్తామని నిరుద్యోగ సమస్యలపై ఉపాధ్యాయ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, కేశవరెడ్డి, పావని శ్రీనివాస్,శశి కుమార్, ఐలయ్య, తాయొద్దీన్ బాబా, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## -గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో హమాలీ కార్మికుల నిరసన

### -జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి అధ్యక్షులు ఎం.ఏ. గౌస్ హెచ్చరిక.



గోదావరిఖని టౌన్, రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్) రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీలకు కూలీ రేట్లు పెంచకుంటె ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు ఎం.ఏ.గౌస్ హెూల్ సేల్ వ్యాపారులను హెచ్చరించారు. ఆదివారం గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో ఆయన హమాలీలతో కలిసి హెూల్ సేల్ వ్యాపారుల మొండి వైఖరి పై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో దాదాపు రెండు వందల మంది హమాలీ వర్కర్స్ హెూల్ సేల్ వ్యాపారుల వద్ద గత ముప్పై సంవత్సరాలుగా పని చేస్తున్నారని, వారికి గత మూడు సంవత్సరాల క్రితం పెంచిన కూలీ రేట్లు చెల్లిస్తున్నారని, కూలీ రేట్లు పెంపు కాలపరిమితి ముగిసి సంవత్సరం గడిచినా ఇంత వరకు కూలీ రేట్లు పెంచాలని అడిగినా, డిమాండ్ లేఖలు ఇచ్చిన రేట్లు పెంచకుండా హెూల్ సేల్ వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. చాలిచాలని కూలి రేట్ల చెల్లింపు తో, వారు మార్కెట్ లో ఉన్న అధిక రేట్ల వల్ల నిత్యావసర వస్తువులు తెచ్చుకోలేక అనేక అవస్తలు పడుతున్నారని ఆయన అన్నారు. తక్షణమే హెూల్ సేల్ వ్యాపారులు స్పందించి హమాలీ కార్మికుల కు కూలీ రేట్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, సతీష్, ఎం.డి.జానీమియా తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో స్వర్గీయులు బండారు పోతులయ్య రెండవ వర్ధంతి



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి(శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో బాబు జగజ్జీవన్ రావు సర్కిల్ నందు స్వర్గీయులు బండారు పోతలయ్య రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి స్మరించుకొని తరించుకోవడం జరిగినది ఆయన అనంతపురం జిల్లాలో చేసినటువంటి సేవలు చాలా అమూల్యమైనది మరువరానిది ఆయన స్ఫూర్తితో అనంతపురం జిల్లా సంభాషించుకుంటూ ఉమ్మడి జిల్లా అని నియోజకవర్గాలలో యువతరాన్ని ముందుకు తీసుకురావాలని ఆయన చేసిన కష్టం ఆయన చేసిన శ్రమ వృధా కాకూడదని అనంతపురం జిల్లాలో ఉండబడే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎం ఈ ఎఫ్ ,అందరూ స్ఫూర్తిగా తీసుకొని కృషి చేయాలని మహా జననేత మందకృష్ణ మాదిగ అడుగుజాడలో నడిచినటువంటి బండారు పోతలయ్య తరతరాలుగా స్మరించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఘనంగా నివాళులర్పించడం జరిగింది అదేవిధంగా మహా జననేత మన్య శ్రీ మందకృష్ణ మాదిగ నవంబర్ నెల 5వ తారీఖున అనంతపురం జిల్లాలో తలపెట్టినటువంటి సదస్సులు విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు దెబ్బల శ్రీరామ, ధర్మవరం నియోజకవర్గం సీనియర్ నాయకులు భూదప్ప మాదిగ, ఎంఎస్పి అధికార ప్రతినిధి రాప్తాడునాగభూషణ్ మాదిగ , సీనియర్ నాయకులు చిన్నవారిపల్లి శివయ్య, తాడిమర్రి సీనియర్ నాయకులు బండారు రామాంజనేయులు, మల్లేపల్లి వీర, సీనియర్ నాయకులు ఆటో రామాంజనేయులు, పై కాలనీ యాదగిరి మండల అధ్యక్షులు నాగరాజు, పెద్దన్న ,నరసింహమూర్తి, శివయ్య, భజన ఎర్రగుంట్ల నరసింహులు, వంశి, సుధాకర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి రూరల్ రిపోర్టర్ శ్రావణ్ కుమార్ మధు వీణ ల పెళ్లికి హాజరైన జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) కమిటీ సభ్యులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రూరల్ వసంతపురంలో తిక్కయ్య స్వామి దేవస్థానం ఆంధ్రజ్యోతి రూరల్ రిపోర్టర్ శ్రావణ్ కుమార్ మధువీణా ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) కమిటీ సభ్యులు సత్య సాయి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు యమ్ దొడ్డప్ప, ఆర్ గోవర్ధన్ రెడ్డి, సెక్రటరీ, నరసింహులు మరియు జాప్ కమిటీ సభ్యులు, గణేష్, రామాంజనేయులు, చిరంజీవి,ఈశ్వరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రగ్బీ ఆడుతున్నారంటే యుద్ధానికి సిద్ధమైనట్లే: నంద్యాల ఎంపీ.డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్ ): మహిళలు రగ్బీ సాధన చేస్తుంటే యుద్ధానికి సిద్ధమైనట్లేనని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఆదివారం సాయంత్రం స్థానిక ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ ఇతర ఆటలతో పోలిస్తే ఈ గేమ్ కొంత డిఫరెంట్ గా ఉంటుందని, ఇటువంటి గేమ్ లు సాదన చేయడం మహిళలు తమకెంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే ఇలాంటి పోటీలు నంద్యాల నియోజకవర్గంలో జరగడం అందులో ఆర్జీఎం కళాశాలలో జరగటం మరింత సంతోషంగా ఉందన్నారు.అనంతరము మొదటి స్థానం సంపాదించిన గుంటూరు జిల్లా మహిళా జట్టుకు గోల్డ్ మెడల్స్ తో పాటు 50 వేల రూపాయల చెక్కును ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేసి అభినందించారు.రెండవ,మూడవ స్థానంలో నెగ్గిన పశ్చిమగోదావరి,నంద్యాల ఆర్జియం జట్లకు సిల్వర్ మెడల్స్ తో పాటు 30,20వేల చెక్కును ఆమె అందజేశారు.ఈకార్యక్రమంలో ఆర్జియం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ అశోక్,ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, నంద్యాల ఇన్చార్జీలు నిమ్మకాయల సుధాకర్, కొండేపోగు చిన్న సుంకన్న, స్పోర్ట్స్ అథారిటీ పరిశీలకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చైనాలో జనాభా సంక్షోభం.. మూతపడుతున్న వేలాది పాఠశాలలు!



బీజింగ్: చైనా కొంతకాలంగా తీవ్ర జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ ప్రభావం విద్యతోపాటు అనేక రంగాలపై పడుతున్నట్లు తెలుస్తోంది.జననాల రేటు ఇటీవల గణనీయంగా తగ్గడంతో దేశవ్యాప్తంగా వేలాది పాఠశాలలు మూసివేసినట్లు తాజా నివేదిక వెల్లడించింది.2023లో దేశవ్యాప్తంగా 14,808 కిండర్ గార్టెన్లు మూతపడినట్లు చైనా విద్యాశాఖ తాజా నివేదిక వెల్లడించింది. పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య అంతకుముందు ఏడాదితో పోలిస్తే 11శాతం తగ్గడం ఇందుకు కారణంగా పేర్కొంది. అటు ప్రాథమిక పాఠశాలల సంఖ్యలోనూ భారీ తగ్గుదల కనిపించింది. 2023 ఏడాదిలో 5645 పాఠశాలలు మూతపడినట్లు అధికారిక గణాంకాలు పేర్కొన్నాయి.చైనా జనాభా వరుసగా రెండో ఏడాది పడిపోయి ఇటీవల 140 కోట్లకు చేరుకుంది. గతేడాది జననాల సంఖ్య దాదాపు 20లక్షలు తగ్గినట్లు అంచనా. 2023లో దేశవ్యాప్తంగా 90లక్షల జననాలు చోటుచేసుకోగా.. 1949 నుంచి ఇంత తక్కువగా నమోదు కావడం అదే తొలిసారి.

### రెండు సంక్షోభాలు..

జనాభా పరంగా చైనా రెండు సంక్షోభాలను ఎదుర్కొంటోంది. ఓవైపు జననాల, సంతానోత్పత్తి రేట్లు తగ్గిపోగా.. మరోవైపు వృద్ధ జనాభా పెరిగిపోతుంది. 2023 నాటికి 60ఏళ్లు పైబడిన వారి సంఖ్య 30 కోట్లకు చేరుకోగా.. 2035 నాటికి ఈ సంఖ్య 40కోట్లు, 2050 నాటికి 50 కోట్లకు చేరుకుంటుందని ఇటీవల ఓ నివేదిక అంచనా వేసింది.ఈ క్రమంలోనే మూతపడిన కిండర్‌గార్టెన్లను వృద్ధుల సంరక్షణ కేంద్రాలుగా మారుస్తున్నారు. ఆయా పాఠశాలల సిబ్బంది కూడా వృద్ధులకు సంరక్షకులుగా విధులు నిర్వర్తించేందుకు సిద్ధమవుతున్నారని నివేదికలు చెబుతున్నాయి.

## క్రికెట్ అభిమానులారా క్షమించండి.. మహ్మద్ షమీ ఎమోషనల్ పోస్ట్




భారత్ వేదికగా 2023లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో గాయపడి.. ఆ తర్వాత లండన్‌లో శస్త్ర చికిత్స చేయించుకున్న టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేకపోయాడు.దీంతో భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య వచ్చే నెలలో జరగనున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి సెలక్టర్లు ఎంపిక చేయలేదు. ఈ మధ్యనే కసరత్తు మొదలు పెట్టడంతో సంపూర్ణంగా సిద్ధం కాలేకపోయాడు. దీంతో సెలక్టర్లు పరిగణనలోకి తీసుకోలేదు. ఫిట్‌నెస్ సాధించి జట్టుకు ఎంపిక కాలేకపోయినందుకు క్షమించాలని క్రికెట్ అభిమానులు, బీసీసీఐని మహ్మద్ షమీ కోరాడు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా భావోద్వేగ పోస్ట్ పెట్టాడు." నా వంతు కృషి చేస్తూ ఫిట్‌నెస్ విషయంలో రోజు రోజుకీ మెరుగుపడుతున్నాను. మ్యాచ్‌కు, దేశవాళీ క్రికెట్‌లో టెస్ట్ ఫార్మాట్ క్రికెట్ ఆడేందుకు ప్రతి రోజు కష్టపడుతూ ఉంటాను. క్రికెట్ అభిమానులందరికీ, బీసీసీఐకి నా క్షమాపణలు. అయితే అతి త్వరలో రెడ్ బాల్ క్రికెట్ ఆడటానికి నేను సిద్ధంగా ఉంటాను. లవ్ యూ ఆల్" అంటూ రాసుకొచ్చారు. ఈ సందేశంతో పాటు తన ఫిట్‌నెస్ కసరత్తులకు సంబంధించి ఒక వీడియోను కూడా పోస్ట్ చేశాడు.కాగా గతేడాది భారత్‌లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో షమీకి చీలమండ గాయం అయ్యింది. శస్త్రచికిత్స జరగడంతో ఆటకు దూరమయ్యాడు. అయితే బెంగళూరు, ఇండోర్‌లో జరిగే బెంగాల్ చివరి రెండు రంజీ ట్రోఫీ మ్యాచ్‌లలో షమీ తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకుంటే ఆస్ట్రేలియా పర్యటన రెండవ భాగంలో భారత జట్టులో షమీ చోటుదక్కించుకునే అవకాశాలు ఉన్నాయి.ఆస్ట్రేలియాతో తలపడనున్న జట్టులో మహ్మద్ షమీ లేకపోవడం భారత్‌కు పెద్ద నష్టమని ఆస్ట్రేలియా ప్రధాన కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ వ్యాఖ్యానించారు. అయితే అతడి స్థానంలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్‌లో ఆడబోయే పేసర్లను అంత తేలికగా తీసుకోబోమని వ్యాఖ్యానించాడు. కాగా ఆస్ట్రేలియాలో 2018/19, 2020/21లలో జరిగిన చివరి రెండు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలను భారత్ గెలుచుకుంది.

## ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు..

## ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఆమ్రపాలి



అమరావతి: తెలంగాణ నుంచి ఇటీవల ఏపీ క్యాడర్‌కు వచ్చిన ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ సీఎస్ నీరభ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమ్రపాలిని..ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వీసీఎండీగా ప్రభుత్వం నియమించింది. ఏపీ టూరిజం అథారిటీ సీఈఓగాను పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ జి.వాణిమోహన్‌ను బదిలీ చేసి.. సాధారణ పరిపాలనశాఖలో సర్వీసుల వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు.ప్రస్తుతం ఆ బాధ్యతలు చూస్తున్న పోల భాస్కర్‌ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్మికశాఖ ముఖ్యకార్యదర్శిగా వాణీ ప్రసాద్‌ను నియమించారు. కార్మికశాఖ అదనపు బాధ్యతల నుంచి ఎం.ఎం.నాయక్‌ను రిలీవ్ చేశారు. ఆరోగ్యం కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్‌గా వాకాటి కరుణను నియమించారు. జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

## ఏపీ నర్సెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



అమరావతి: నర్సులపై పని భారం తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ నర్సెస్ అసోసియేషన్ కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.నర్సుల సమస్యలను పరిష్కరించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని కోరింది. ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుంచి వాటిని సాధించుకునేందుకు కృషి చేయనున్నట్లు నూతనంగా ఎన్నికైన సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రాధమ్మ, ప్రధాన కార్యదర్శి కోటమ్మ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ నర్సెస్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏపీ ఎన్జీవో రాష్ట్ర సంఘం బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ఎన్జీవో సంఘం నేతలు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యవర్గం నేతలు మాట్లాడుతూ.. జిల్లాల పరిధిలోని పీహెచ్‌సీల్లో ముగ్గురు స్టాఫ్ నర్సుల విధానానికి బదులుగా నలుగురు స్టాఫ్ నర్సుల విధానాన్ని ఏర్పాటు చేయాలని, మహిళా నర్సులకు 5 రోజుల స్పెషల్ లీవ్‌ను మంజూరు చేయాలని కోరారు.మారుమూల ప్రాంతాల్లోని పీహెచ్‌సీల్లో పని చేసే నర్సుల డ్యూటీ సమయాన్ని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అమలు చేయాలని, చైల్డ్ లీవ్ అమలులో వయసు పరిమితిని తొలగించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సాధించుకుంటామని ఈ సందర్భంగా నూతన కార్యవర్గం స్పష్టం చేసింది.

## న్యూజిలాండ్‌తో రెండో వన్డే.. టీమిండియా ఓటమి



అహ్మదాబాద్ వేదికగా భారత మహిళల క్రికెట్ జట్టుతో ?ఇవాళ (అక్టోబర్ 27) జరిగిన రెండో వన్డేలో న్యూజిలాండ్ 78 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 259 పరుగులు చేసింది.సూజీ బేట్స్ (58), కెప్టెన్ సోఫీ డివైన్ (79) అర్ధ సెంచరీలతో రాణించగా.. జార్జియా ప్లిమ్మర్ (41), మ్యాడీ గ్రీన్ (42) ఓ మోస్తరు స్కోర్లతో పర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో రాధా యాదవ్ నాలుగు వికెట్లు తీయగా.. దీప్తి శర్మ రెండు, ప్రియా మిశ్రా, సైమా ఠాకోర్ తలో వికెట్ పడగొట్టారు.అనంతరం 260 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్ 47.1 ఓవర్లలో 183 పరుగులకు ఆలౌటైంది. కివీస్ బౌలర్లు లియా తహుహు, సోఫీ డివైన్ తలో మూడు వికెట్లు.. ఏడెన్ కార్సన్, జెస్ కెర్ చెరో రెండు వికెట్లు పడగొట్టి టీమిండియా పతనాన్ని శాశించారు. భారత ఇన్నింగ్స్‌లో రాధా యాదవ్ (48) టాప్ స్కోరర్‌గా నిలువగా.. షెఫాలీ వర్మ 11, స్మృతి మంధన 0, యస్తికా భాటియా 12, హర్మన్‌ప్రీత్ కౌర్ 24, జెమీమా రోడ్రిగెజ్ 17, తేజల్ హసబ్నిస్ 15, దీప్తి శర్మ 15, అరుంధతి రెడ్డి 2, సైమా ఠాకోర్ 29 పరుగులు చేసి ఔటయ్యారు.కాగా, మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో తొలి వన్డేలో టీమిండియా విజయం సాధించిన విషయం తెలిసిందే. రెండో వన్డేలో న్యూజిలాండ్ గెలుపుతో 1-1తో సిరీస్ సమం అయ్యింది. ఇరు జట్ల మధ్య నిర్ణయాత్మక మూడో వన్డే ఇదే అహ్మదాబాద్ వేదికగా అక్టోబర్ 29న జరుగనుంది.

## వాళ్లే తమకు మొదటి శత్రువులు.. విజయ్ సంచలన వ్యాఖ్యలు



తమిళ స్టార్ హీరో విజయ్ తమిళ వెట్రి కళగం పేరిట రాజకీయ పార్టీ స్థాపించిన విషయం తెలిసిందే. అయితే ఇవాళ విల్లుపురం జిల్లా విక్రవండి వద్ద టీవీకే భారీ రాజకీయ బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ్ తన తొలి రాజకీయ ప్రసంగం చేశారు. బీజేపీతో తాము సిద్ధాంతపరంగా విభేదిస్తామని.. డీఎంకేని రాజకీయంగా వ్యతిరేకిస్తామని తమ వైఖరిని స్పష్టం చేశారు.సమాజంలో చీలికలు తీసుకొచ్చేందుకు ఓ గ్రూపు ప్రయత్నిస్తోందని.. సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నించే వాళ్లు తమకు మొదటి శత్రువులు అని పేర్కొన్నారు. సర్దుబాటు రాజకీయాలకు, రాజీ ధోరణులకు తాము పూర్తి వ్యతిరేకమని స్పష్టం చేశారు. తాను వ్యక్తి గత ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి రాలేదని.. సామాజిక నిబద్ధతో రాజకీయాల్లో అడుగుపెట్టానని తన గొంతు వినిపించారు. రాజకీయాలకు కొత్త వాడిని కావచ్చు.. కానీ నా చిత్తశుద్ధిని ఎవ్వరూ శంకించలేరని స్పష్టం చేశారు విజయ్ దళపతి. తమ పార్టీకి ప్రధాన శత్రువులు అవినీతి, మతోన్మాదం అని వెల్లడించారు.

## ప్రధాని మోదీకి సజ్జనార్ ధన్యవాదాలు.. ఎందుకంటే



హైదరాబాద్: డిజిటల్ అరెస్టుల పేరుతో అమాయకులను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్న సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ ఇవాళ (ఆదివారం) 'మన్ కీ బాత్' 115వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ అప్రమత్తం చేసిన విషయం తెలిసిందే. డిజిటల్ అరెస్టులపై ప్రధాని చేసిన ప్రసంగంపై సీనియర్ ఐపీఎస్ అధికారి, టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. కర్ణాటకలోని విజయపూర్ చెందిన సందీప్ పాటిల్ అనే వ్యక్తి.. నకిలీ పోలీసుతో మాట్లాడుతున్న వీడియోను సెప్టెంబర్ 19న తొలుత తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశానని, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంలో భాగంగా తాను చేసిన ట్వీట్ ఆధారంగా సందీప్ పాటిల్‌ను గుర్తించారని అన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ గారు సంతోష్ పాటిల్ ధైర్యాన్ని మెచ్చుకున్నారని ప్రస్తావించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల నియంత్రణకు అవగాహన కోసం ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు అని సజ్జనార్ పేర్కొన్నారు. కాగా సజ్జనార్ చేసిన ట్వీట్ ఆధారంగా సంతోష్ పాటిల్‌ను హోంశాఖ, పీఎంవో గుర్తించాయి. నేటి మన్ కీ బాత్ కార్యక్రమంలో డిజిటల్ అరెస్ట్ మోసాలపై ప్రధాని నరేంద్ర మోదీ చర్చించారని, నకిలీ పోలీస్‌తో ఒక వ్యక్తి మాట్లాడిన వీడియోను షేర్ చేశారని సజ్జనార్ ప్రస్తావించారు. ఆ వ్యక్తి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా ఎలా వ్యవహరించాడో ప్రస్తావించారని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా ఇలాంటి సైబర్ మోసాలకు గురైనా, లేక కేటుగాళ్లు సంప్రదించడానికి ప్రయత్నిస్తే వెంటనే 1930కి డయల్ చేయాలని సజ్జనార్ సూచించారు. సురక్షితమైన డిజిటల్ భారతదేశాన్ని రూపొందించేందుకు కలిసి రావాలంటూ పిలుపునిచ్చారు.

### డిజిటల్ అరెస్టులపై ప్రధాని అవగాహన

కాగా డిజిటల్ అరెస్టుల పేరుతో అమాయకులను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్న సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ ఆదివారం 'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్ర మోదీ అప్రమత్తం చేశారు. డిజిటల్ అరెస్ట్ పేరిట అమాయకులను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్న సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ దర్యాప్తు సంస్థ కూడా ఫోన్ ద్వారా కానీ వీడియో కాల్ ద్వారా కానీ విచారణ చేపట్టదని సూచించారు. దీన్ని గమనించి పోలీసులు, ఏజెన్సీల పేరుతో సైబర్ నేరగాళ్లు పాల్పడుతున్న మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. ఈ మేరకు 'మన్ కీ బాత్' 115వ ఎపిసోడ్‌లో ప్రధానమంత్రి మోదీ మాట్లాడారు. దేశ ప్రజలుకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## మణిపూర్లో మరోసారి హింస..




**న్యూఢిల్లీ,:** మణిపూర్లో మరోసారి హింసాత్మక పరిస్థితులు నెలకొన్నాయి. ఆదివారం తెల్లవారుజామున ఇంఫాల్ పశ్చిమ జిల్లా కౌత్రుక్, బిష్ణుపూర్ జిల్లాలోని ట్రోంగ్లావోబీలో బాంబు పేలుళ్లతో సహా కాల్పులు జరిగినట్లు అధికారులు తెలిపారు. లమ్సాంగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌత్రుక్ చింగ్ లైకై గ్రామంపై కుకీ మిలిటెంట్లు అధునాతన తుపాకులు, బాంబులతో దాడికి పాల్పడినట్టు వెల్లడించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఆ ప్రాంతంలో భారీగా బలగాలను మోహరించారు. అనంతరం మిలిటెంట్ల పైకి ఎదురు కాల్పులు జరపగా పరిస్థితి అదుపులోకి వచ్చినట్టు తెలుస్తోంది. సుమారు నాలుగు గంటల పాటు కాల్పులు జరిగినట్టు సమాచారం. అలాగే బిష్ణుపూర్ జిల్లాలోని మోయిరాంగ్ పోలీస్ స్టేషన్కు దక్షిణంగా 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న ట్రోంగ్లావోబీ గ్రామంపై అనుమానిత కుకీ ఉగ్రవాదులు దాడి చేసినట్టు బిష్ణుపూర్ జిల్లా పోలీసులు తెలిపారు. కుకీ మిలిటెంట్లు గెల్జాంగ్, మోల్సాంగ్ ప్రాంతాల నుంచి కాల్పులు జరిపినట్టు పేర్కొన్నారు. ఈ సమయంలో గ్రామ వాలంటీర్లతో పాటు రాష్ట్ర బలగాలు మిలిటెంట్లపైకి ఎదురు కాల్పులు జరిపినట్టు తెలిపారు. అయితే ఈ రెండు ఘటనల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. మరోవైపు తెంగ్నౌపాల్ జిల్లాలో నిషేధిత పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఇద్దరు కార్యకర్తలను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## తల్లిని కోర్టుకు ఈడ్చిన జగన్.. విషపు నాగు కాదా




అమరావతి: 'ఆస్తుల్లో నలుగురు చిన్న బిడ్డలకు సమాన వాటా ఉంటుందన్న వైఎస్ఆర్ మ్యాండేట్ అబద్ధమని మీ బిడ్డల మీద ప్రమాణం చేసి చెప్పగలరా?' అని విజయసాయిరెడ్డిని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. మీరు చదివింది జగన్‌మోహన్ రెడ్డి స్క్రిప్ట్ కాదని ప్రమాణం చేస్తారా? అని నిలదీశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా జగన్‌పై విమర్శలు గుప్పించారు. " మీరు కూడా జగన్ మోచేతి నీళ్లు తాగిన వారే. ఆర్థికంగా, రాజకీయంగా జగన్ వల్ల బలపడిన వాళ్లే. వైఎస్ఆర్ మరణానికి ముమ్మాటికీ కాంగ్రెస్ కారణం కాదు. రెండు సార్లు ఆ పార్టీని అధికారంలోకి తెచ్చింది వైఎస్ఆర్. బంగారు బాతును ఎవరూ చంపుకోరు. సొంత కళ్లను ఎవరూ పొడుచుకోరు. వైఎస్ఆర్ మరణం తర్వాత ఛార్జ్‌షీట్‌లో ఆయన పేరు చేర్పించింది మీ నాయకుడు జగన్ కాదా? కేసుల నుంచి బయటపడటానికి పొన్నవోలుతో కలిసి ఈ కుట్ర చేయలేదా? అది నిజం కాకపోతే జగన్ సీఎం అయిన వెంటనే మొదటగా అడ్వకేట్ జనరల్ పదవి ఎందుకు ఇచ్చారు? ఇప్పుడు మళ్లీ తన సొంత ప్రయోజనాల కోసం తల్లిని కోర్టుకు ఈడ్చిన జగన్.. విషపు నాగు కాదా? చంద్రబాబుతో నాకు వ్యక్తిగత సంబంధాలు లేవు. వైఎస్ఆర్ తన బిడ్డ పెళ్లికి చంద్రబాబును పిలిచారు. అలాగే నేను కూడా పిలిచాను. ప్రతిపక్ష నేతను పెళ్లికి ఆహ్వానిస్తే నా చీర గురించి కూడా విపరీత అర్థాలు తీసే మీ లాంటి వాళ్లకు సంస్కారం ఉందని ఎలా అనుకోవాలి?" అని షర్మిల మండిపడ్డారు. జగన్‌కు ఇంకా చంద్రబాబు పిచ్చి వీడలేదని, ఇప్పటికీ అద్దంలో చూసుకున్నా ఆయన కనిపిస్తున్నట్లుందని షర్మిల వ్యాఖ్యానించారు. చంద్రబాబు కళ్లలో ఆనందం చూడటానికో.. ఆయన బ్రాండ్‌ను ఫాలో అవ్వడానికో, ఆయన్ని ఇంప్రెస్ చేయడానికో పని చేయాల్సిన అవసరం తనకు లేదని షర్మిల పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశలు, ఆకాంక్షలు వమ్ము చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయామని పేర్కొంటున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అన్ని ఏమయ్యాయని ప్రశ్నించారు. దళిత బంధు ఉందో లేదో తెలియదు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులకు ఈ పది నెలల్లో వడ్డీలు ఎంత కట్టారు..? అసలు ఎంత కట్టారని ప్రశ్నించారు కిషన్ రెడ్డి. రైతు బంధు ఇవ్వడం లేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో స్పష్టం చేయాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల పరిస్థితి ఏంటి..? అని ప్రశ్నించారు. పెన్షన్లను రూ.4వేలకు పెంచుతామని చెప్పి ఇంత వరకు పెంచలేదని స్పష్టం చేశారు. ఇవాళ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గందరగోళంలో ఉందన్నారు. యువతకు నిరుద్యోగ భృతి గురించి ఇంకా సీఎం ఆలోచించడం లేదని స్పష్టం చేశారు. మూసీ భూములు ఎంత అమ్మాలనుకుంటున్నారని ప్రశ్నించారు. ఆర్థిక పరిస్థితి పై పదినెలల కాలంలో జరిగిన అప్పుల పై, ఇంకా చేయాలనుకుంటున్న అప్పులపై శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# ఇరాన్‌పై నిప్పుల వర్షం

**ప్రతీకార దాడులకు దిగిన ఇజ్రాయెల్ సైన్యం**

**మూడు ప్రావిన్స్‌ల్లో తెల్లవారుజామునే భీకర దాడులు**

**100 ఫైటర్ జెట్లతో 20 లక్ష్యాలపై గురి**

**క్షిపణులు, డ్రోన్ల తయారీ కేంద్రాలు, సైనిక స్థావరాలపై దాడులు**

**నలుగురు సైనికులు మృతి చెందినట్లు ఇరాన్ వెల్లడి**

**తమకు పరిమిత నష్టమే వాటిల్లిందని స్పష్టీకరణ**



టెల్ అవీవ్: పశ్చిమాసియాలో పరిస్థితులు ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారిపోయాయి. ఊహించినట్లుగానే ఇరాన్‌పై ఇజ్రాయెల్ సైన్యం ప్రతీకార చర్యలు ప్రారంభించింది. శనివారం తెల్లవారుజామున యుద్ధ విమానాలతో విరుచుకుపడింది. ఇలామ్, ఖుజిస్తాన్, టెహ్రాన్ ప్రావిన్స్‌ల్లోని సైనిక, ఆయుధ స్థావరాలే లక్ష్యంగా దాడులకు దిగింది. మొత్తం 100 ఫైటర్ జెట్లతో మూడు దశల్లో 20 లక్ష్యాలపై కచ్చితత్వంతో కూడిన దాడులు నిర్వహించింది. ఇరాన్‌కు చెందిన క్షిపణి, డ్రోన్ల తయారీ కేంద్రాలు, ప్రయోగ కేంద్రాలపై వైమానిక దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. అయితే, చమురు నిల్వలపై దాడులు జరిగాయా లేదా అనేది తెలియరాలేదు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో, చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు సమాచారం. తాజా దాడుల్లో ఇరాన్‌కు ఎంతమేరకు నష్టం వాటిల్లిందన్న సంగతి ఇజ్రాయెల్ బయటపెట్టలేదు. ఇరాన్‌పై దాడుల తర్వాత తమ యుద్ధవిమానాలు క్షేమంగా వెనక్కి తిరిగి వచ్చాయని వెల్లడించింది. గత నాలుగు దశాబ్దాల తర్వాత ఇరాన్‌పై మరో దేశం నేరుగా దాడికి దిగడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ ఆపరేషకు ఇజ్రాయెల్ 'పశ్చాత్తాప దినాల మిషన్' అని పేరుపెట్టింది.

### రంగంలోకి అత్యాధునిక యుద్ధ విమానాలు

ఇజ్రాయెల్ సైన్యం పక్కా ప్రణాళికతో ఇరాన్‌పై దాడికి దిగినట్లు సమాచారం. అత్యాధునిక ఫైటర్ జెట్లను సైన్యం రంగంలోకి దించింది. ఐదో తరం ఎఫ్-35 అడిర్ ఫైటర్ జెట్లు, ఎఫ్-15టీ గ్రౌండ్ అటాక్ జెట్లు, ఎఫ్-16ఐ సూఫా ఎయిర్ డిఫెన్స్ జెట్లు ఇందులో ఉన్నాయి. ఇవి 2 వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదింగలవు. ఇజ్రాయెల్ ప్రధానంగా ఇరాన్ సైనిక, ఆయుధ స్థావరాలపైనే గురిపెట్టింది. జనావాసాల జోలికి వెళ్లలేదు. తొలుత రాడార్, ఎయిర్ డిఫెన్స్ కేంద్రాలపై దాడికి పాల్పడింది. అనంతరం సైనిక స్థావరాలు, మిస్సైల్, డ్రోన్ల కేంద్రాలపై క్షిపణుల వర్షం కురిపించింది. మొత్తం మూడు దశల్లో దాడులు జరగ్గా, ఒక్కో దశ దాడిలో దాదాపు 30 చొప్పున యుద్ధవిమానాలు పాల్గొన్నాయి. మరోవైపు ఇరాన్ నుంచి ప్రతిదాడులు జరిగే అవకాశం ఉందన్న అంచనాతో ఇజ్రాయెల్, అమెరికా తమ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను అప్రమత్తం చేశాయి. విమానాల రాకపోకలకు వీల్లేకుండా ఇరాన్, ఇరాక్ తమ గగనతలాన్ని మూసివేశాయి.

### టెహ్రాన్‌లో సాధారణ పరిస్థితులే..

ఇజ్రాయెల్ దాడుల్లో తమకు పరిమిత నష్టమే వాటిల్లిందని, ఎదురుదాడిలో నలుగురు సైనికులు మృతి చెందారని ఇరాన్ అధికారులు తెలిపారు. ఇజ్రాయెల్ దాడులను తమ గగనతల రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టిందని చెప్పారు. దాడుల అనంతరం టెహ్రాన్‌లో సాధారణ పరిస్థితులే కనిపించాయి. పిల్లలు స్కూళ్లకు వెళ్లారు. దుకాణాలు ఎప్పటిలాగే తెరుచుకున్నాయి. పెట్రోల్, డీజిల్ బంకుల వద్ద మాత్రం జనం బారులు తీరి కనిపించారు. ఇదిలా ఉండగా, ఇరాన్‌పై దాడుల పట్ల మిశ్రమ స్పందన వ్యక్తమైంది. ఇజ్రాయెల్ చర్యను పలు దేశాలు ఖండించాయి. సంయమనం పాటించాలని సూచించాయి. అమెరికా వంటి మిత్రదేశాలు మాత్రం ఇజ్రాయెల్‌కు మద్దతు పలికాయి.

### 25 రోజుల తర్వాత ప్రతిదాడి

ఇరాన్‌పై దాడుల సందర్భంగా కొన్ని ఫొటోలు, వీడియోలను ఇజ్రాయెల్ విడుదల చేసింది. ఇందులో టెల్ అవీవ్ ఉన్న కిర్యా మిలటరీ బేసులోని మిలటరీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, రక్షణ శాఖ మంత్రి యోవ్ గల్లాంట్ సైనిక సలహాదారులతో, సైనికాధికారుతో చర్చిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. కొన్ని రోజుల క్రితం ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్‌బొల్లా, హమాస్ నాయకులు మరణించడం పట్ల ఇరాన్ ఆగ్రహంతో రగిలిపోయింది. ఈ నెల 1న ఇరాన్ సైన్యం ఇజ్రాయెల్ భూభాగంపై దాదాపు 200 క్షిపణులు ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఇరాన్ పెద్ద తప్పు చేసిందని, తాము తగిన జవాబు ఇవ్వక తప్పదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అప్పుడే హెచ్చరించారు. ఇరాన్ దాడి చేసిన వెంటనే ఇజ్రాయెల్ ప్రతిదాడులకు దిగే అవకాశం ఉందని అప్పట్లో భావించినప్పటికీ ఇజ్రాయెల్ వ్యూహాత్మకంగా వెనక్కి తగ్గింది. అప్పుడు వాతావరణం అనుకూలించకపోవడంతో తమ ఆపరేషన్ వాయిదా వేసుకుంది. పరిస్థితులు సానుకూలంగా మారడంతో 25 రోజుల తర్వాత ఇరాన్‌పైకి యుద్ధ విమానాలు పంపించింది.

# ఆధునిక మహాభారత సృష్టికర్త..



గుంటూరు శేషేంద్ర శర్మ సంప్రదాయ సాహిత్యంపై ఎంతో ప్రభుత ఉన్న కవి. రాష్ట్ర ప్రభుత్వంలో అధికారిగా ప్రజలతో సాన్నిహిత్యం గల కవి. మరే ఇతర కవికీ లభించని సమాజం ప్రత్యక్షానుశీలనం శేషేంద్ర శర్మ గారికి ఉంది. పైగా విభిన్న దేశాలు, సంస్కృతులు ప్రత్యక్షంగా దర్శించిన కవి. తెలుగు, ఇంగ్లిష్, సంస్కృతం, ఉర్దూ భాషలలోని కవిత్వంతో తలస్పర్శి పాండిత్యం ఉన్న కవి. ఫలితంగా శేషేంద్ర శర్మ గారి కవిత్వం ఆలోచనా నేపథ్యానికి వైశాల్యం ఎక్కువ అయింది. ఆయన కలమెత్తితే అందులోంచి నక్షత్రాలు అక్షరాలుగా రాలతాయి. సూర్యుడు, చంద్రుడు జెండాలెగరేసే శక్తులుగా పర్వత శిఖరాలు నిశ్శబ్ద పరీవాహ ప్రాంతంలోని నిలువెత్తున నిల్చున్న మహర్షుల్లా- వృక్షాలు, అరణ్యాలు శక్తిని నిస్వార్థంగా, చైతన్యశీలంగా వినియోగించే మనుషుల్లా- ఇలా పాంచభౌతిక దేహమూ, పంచభూతాత్మక ప్రపంచమూ రెండూ కవి ఊహా యవనిక మీద విశ్వరూపంలో ప్రదర్శితవౌతాయి. ఆది కవి నుంచి ఆధునిక కవి దాకా కాలం పరీక్ష నాళికలో కవిత్వాన్ని శాస్త్రీయ దృష్టితో మైక్రో ఎనాలసిస్ చేస్తే ఒక ప్రగతిశీలమైన తత్వ చింతనకు ప్రాతినిధ్యం వహిస్తూ రచించిన సృజనా స్వరూపాలే శాశ్వతత్వాన్ని పొందుతున్నాయి. సమాజ నిష్టం కానీ వైయక్తిక అనుభూతుల సృజనా స్వరూపాలకు ఆయువు తక్కువే. వేదాలు, ఉపనిషత్తులు, అరణ్యకాలు, బ్రాహ్మణ్యాలు, పురాణాలు, ఇతిహాసాలు, కావ్యాలు, ఖండకావ్యాలు, వచన కవిత్వం, మినీ కవిత్వం-హైకూలు - నానీలు- ఇలా విభిన్న రూపాలలో సృజన జరిగింది. జరుగుతోంది. ప్రతిరూపం వెనుక సమకాలీన సమాజం, కాలం స్వభావం స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. సమర్థంగా ప్రతిబింబించినవి ప్రజల నోళ్లకెక్కాయి. అసమర్థంగా ప్రతిబింబించినవి అజ్ఞాతంగా మిగిలిపోయాయి.

కవి కాదు... సమాజం కనిపించాలి!

సమర్థత- అసమర్థత అన్నవి కవి పరిణతిపై ఆధారపడి ఉంటుంది. ఇతివృత్తం, తీసుకున్న చందం- అలంకారిక పదబంధ ప్రయోగ నైపుణ్యం, అన్నింటికి మించి కవి చిత్తశుద్ధి- అతనికి గల మేధాశక్తి, ఆత్మశక్తి అన్నీ కలిసి శక్తివంతమైన అభివ్యక్తిగా రూపొందుతాయి. వేదకాలపు సమాజంలో వున్న అభివ్యక్తి ఈ కాలానికి పనికిరాదు. అభివ్యక్తి సమాజ స్వభావంపై ఆధారపడి ఉంటుంది. ఉండాలి కూడా. అలాగే ఒక కవి తన జీవన కాలంలో రచించిన కవిత్వం అంతా ఒకేలా ఉండదు. శైలీ వైరుధ్యాలు, సిద్ధాంత వైరుధ్యాలు ఉంటాయి. కవి తన జీవితంలో రాసిన కవిత్వంలో సింహభాగాన్ని ఒక చోట చేర్చి సింహావలోకనం చేసుకుంటే అందులో తాను కనిపించకూడదు. తను నివసించిన సమాజం కన్పించాలి. కాలస్వభావం కనిపించాలి. అప్పుడే అతడు కవిగా సఫలమైనట్లు. ఈ నేపథ్యంలో గుంటూరు శేషేంద్ర శర్మగారి ఆధునిక మహాభారతాన్ని అనుశీలిద్దాం.

ప్రాచీన పరిభాష... అధునాతన భావ స్పర్శ

అంతటి భావనోల్బణాన్ని వ్యక్తీకరించడానికి కవి కొత్త పరిభాష కోసం సహజంగా తహతహపడతాడు. ఆ పరిభాష కొన్ని సందర్భాల్లో అయత్నకృతంగానూ, కొన్నిచోట్ల ప్రయత్నపూర్వకంగానూ వ్యక్తమవుతుంది. శేషేంద్ర ఆధునిక మహాభారతానికి అనుబంధ కావ్యంగా జనవంశం అనే కృతిని సంకలనం చేశారు. అందులో కవిగా శేషేంద్ర అభివ్యక్తి కోసం చేసిన ప్రయత్నాలన్నీ కనబడతాయి. 'విధి నా చేతికిచ్చిన విషపాత్రిక నగరం /ఇక్కడే వెయ్యిసార్లు నా లోకాల్ని కోల్పోయా' కవికి మానవ నాగరితా పరిణామంలో తాను ప్రజలు- నగరం- ప్రకృతి మధ్య లోపించిన ఆత్మీయ సమతుల్యాన్ని తిరిగి పొందే తీవ్ర వాంఛ వ్యక్తపరుస్తాడు. 'రాళ్ల కన్నీళ్లు వ్యాపించిన ఈ భూములపైన వేస్తాడు ఒకడు- ఇనుప కండరాల దేహం మీద సుళ్లు తిరిగేము'- అని అంటూ 'అరే నా దేశంలోనే నా గొంతు పరాయిదైపోయిందే' అని బాధపడతాడు. 'అరే ఈ గుంపుకు ఎలా మేల్కొనాలో తెలియదు- / ఎలా బాహువులు చాపి తన ఇనుపకాళ్లు / ఇలాతలంలో మోపాలని తెలియదు'.

సంప్రదాయ పరిమళాల ఆనందపు రుచి

నా దేశం - నా ప్రజలు అన్న ఒక్క పర్వంలోనే ఆధునిక మహాభారత హృదయం ఉంది. అయితే కవి ప్రేయసిని మధ్యలో సంబోధించుకుంటూ తనలోని భావాలకు ఆనందపు రుచి కలిగిస్తాడు. బహుశా కావ్యంలో నాయకునితో పాటు నాయకి కూడా ఉండాలనే సాంప్రదాయిక స్పృహేమో అయినా ప్రాచీన కావ్య నిర్మాణ పరిస్థితులని దీంట్లో వెదకడం తప్పు. భౌతిక రూపం మాత్రం ఆశ్వాసాంత గద్య, విభజించిన సర్గలో మాత్రం సంప్రదాయ పరిమళాల్ని నింపుకున్నాయి.

కావ్య పరిభాషని అభివ్యక్తి మింగేస్తే...

ఇక సూర్య పర్వం. సూర్య ప్రతీకగా సాగుతుంది. "నోటినిండా సూర్యుణ్ణి కొరుక్కు తింటున్నా- / పెదవుల కొసల నుంచి ఎర్ర కాంతులు రసం జారిపడుతోంది / అడవుల్లో సంచరిస్తూ దారి తప్పిన లంబాడీ ఒంటరితనం నా యెదుట పడ్డాయి". "కొండల విశ్శబ్దాన్ని బొట్లు బొట్లుగా చప్పరిస్తున్నపుడు చప్పుడు చేసే నా గుండెను కూడా క్షమించలేను" అంటాడు కవి. సహజ కృత్రిమాల మధ్య జరిగే సంఘర్షణ కవిలోంచి అప్రయత్నంగా తన్నుకొని వస్తుంది. ఆకాశాలు ఒరిసే అడవుల నిశ్శబ్దంలో / చెట్లని ముక్కుతో కొట్టి / శబ్దాలు ప్రతిధ్వనింపజేసే వడ్రంగి పక్షి / క్రోటన్ మొక్కల్లో ఏం చేస్తుంది? ఇక్కడ కవి వడ్రంగి పక్షిలా కనపడతాడు. "పళ్లు తిన్నట్లు దినాలు తిన్న నేను/ ద్రాక్ష పళ్లంత కన్నీటి బిందువులు తింటున్నాను". చెప్పే భావాన్ని ఆకర్షణీయమైన అభివ్యక్తి కావ్య పరిభాష మింగేస్తుందేమో అన్న భయం కలుగుతుంది. ఫలితంగా శేషేంద్ర శైలి బాగా వుంది. గొప్ప ఎక్స్‌ప్రెషన్ అని ఆపివేస్తే ప్రతిపాదించిన మూల సిద్ధాంతాన్ని విస్మరించే ప్రమాదం వాటిల్లింది.

వాడే.. రచనలకు ప్రథమ శత్రువు!

చలం ఎప్పుడో ఒకసారి అన్నారట. "ఎవడైనా వచ్చి 'చలంగారూ మీ శైలి అమోఘంగా వుంది' అన్నాడంటే- వాడే తన రచనలకు ప్రథమ శత్రువు" అని. అదే శేషేంద్రకు వర్తిస్తుంది. శేషేంద్ర సభలలో కవిత్వానికి చప్పట్లు కొట్టిన చేతులు- ఆ చేతులలోంచి చేతనలోకి ఎంత అనుభూతి ప్రసరించింది అనేది ఆలోచించాలి. ప్రతి పర్వంలో ప్రతి వాక్యమూ కవితా పౌష్కల్యంతో ఉక్కిరి బిక్కిరవుతుంది. "మరణించి నదులు మాట్లాడతాయి/ మూసీ నదిలా/ మీసాలొస్తే గాలి తుఫానుగా మారుతుంది/ అతనితోపాటు అతని స్వప్నాలు కూడా / కాలుతున్న పరిమళం/ అతడు ఒక శతాబ్దంపై నిల్చున్న వీరుడు". అది ఆద్మ పర్వంలో వుంది. అసలు ఆద్మ పర్వం ఆనడమే కొత్త. సమాసాల వ్యాకరణ సూత్రాలు తెలిసిన శేషేంద్ర తన కవిత్వంలో సూత్రాలు భేదించుకొని పద ప్రయోగాలు చేస్తాడు.

వ్యాకరణాన్ని కాళ్లతో తొక్కగల సాహసం

మానవ జీవిత పొలాలు, పురాతన గొంతు, విశాల కిటికీ, కఠోర తుపాను, పురాతన అడవి ఇలా కావాలనే ప్రయోగిస్తాడు శేషేంద్ర. కారణం అభివక్తి అడ్డం వచ్చే వ్యాకరణాన్ని కాళ్లతో తొక్కగల సాహసం లేకపోతే... 'శ్రీమన్మంగళ కల్కిమూర్తి పరిశుష్మిత ధర్మావనో / ద్దామక్షేత్ర పవిత్ర కీర్తి ఘన ధారా ఘోర ఖడ్గమ్మునన్ / భూమీ జీవ పరిశ్రమాహరణ సంభూతార్థ గర్వాంధులన్ / గ్రామ గ్రామ కబంధులన్ బిలిచి సత్కారంబుగావించుతన్... వంటి దీర్ఘ సమాసాలు గల పద్యాలు రాసిన కవికి, ఆద్మపర్వం వంటి పదాలు కొత్త అభివ్యక్తికోసమే.

కావ్య పరిభాషను ఇచ్చిన విలక్షణ కవి

శేషేంద్ర ప్రేమ కవిత్వంలోనూ, ఉద్యమస్ఫూర్తినందించే కవిత్వంలోనూ, అంతశ్చేతనను సృజించే కవిత్వం లోను అభివ్యఅభివ్యక్తికి ప్రాధాన్యం ఇస్తాడు. కొత్త కొత్త ఉపమలు, కొంగ్రొత్తకి ప్రాధాన్యం ఇస్తాడు. కొత్త కొత్త ఉపమలు, కొంగ్రొత్త రూపకాలు పద చిత్రాలు ప్రయోగిస్తాడు. సూర్యుడు, సముద్రాల మీద వంగి/ నీళ్లు తాగే గుర్రం / ఆకాశం నగరాల మీది వంగి గర్జించే సింహం/ భూమి శూన్యంలో తిరిగే బొంగరం / జీవితం మనం అడగకుండా వచ్చిన సంగరం... ఆశ్చర్యం కలిగించే కావ్య పరిభాషను ఈ శతాబ్దానికి ఇచ్చిన విలక్షణమైన కవిగా శేషేంద్ర మిగులుతారు.

# అనాగరికాఘోరము



ఎవరిపిచ్చి వారికానందము అని సమాధానపడటానికి లేదు. సభ్యసమాజంలో దాని ప్రభావం ఇతరుల మీద, సంఘం మీద పడుతు న్నపుడు, నాగరిక విలువలు, జీవనంపై సవాళ్లు విసురుతున్నపుడు కలుగజేసుకోవడం అత్యంతావశ్యకం. అనేక వేల సంవత్సరాల పరిణామ క్రమంలో మానవ నాగరికత ఈ దశకు చేరుకున్నది. సభ్యత, మర్యాద, ప్రజాస్వామిక విలువలు, శాస్త్రీయ ఆలోచన మొదలైనవన్నీ మానవుడు సమకూర్చుకున్న సామూహిక అభివృద్ధి. సమాజ పరిణామ క్రమంలో ఆరంభమైన మత ఆచారాలు కూడా పరిణామం చెందుతూ వస్తున్నాయి. శాస్త్రీయత అందించిన ఆలోచనలతో సమాజం ఒక్కొక్క అడుగు ముందుకువేస్తూ ప్రస్థానం సాగుతున్నది. రెండోవైపు విశ్వాసాల పేరుతో మూఢత్వమూ, అశాస్త్రీయతా కొనసాగుతున్నది. శాస్త్రీయ భావాలే మానవ పురోగతికి, అభివృద్ధికి సౌకర్యవంతమైన జీవనానికి దోహదం చేస్తున్నవి. సామాజిక అసమానతల కారణంగా పరిష్కరించు కోలేని సమస్యలు చుట్టుముట్టినపుడు పురుడుపోసుకునే విశ్వాసాలు, మూఢవిశ్వాసాలుగా పరిణామం చెందుతూ వస్తున్నాయి. అవి మరింత ఘోరంగా, అసభ్యంగానూ మన ముందుకు రావటం నేడు చూస్తున్నాము. శివుని ఉపాసకులముగా చెప్పుకునే ఈ అఘోరీ ఘోర వ్యవహారం తెలుగు సోషల్మీడియాలో చాలా అశ్లీలంగా, భయంకరంగా చర్చలోకి వచ్చింది. అంతేకాదు ఆ అఘోరీతోని ఛానెళ్లు, యూట్యూబు ఛానెళ్లు, అనేకానేక కోణాల్లో ఇంటర్వ్యూలు చేసి ప్రజలకు ఇంతవరకు లేని జ్ఞానాన్ని పంచటానికి తెగ ఆత్రుతపడిపోతున్నాయి. మంచిర్యాలకు చెందిన లింగమార్పిడి చేసుకున్న ఒక అమ్మాయి తాను ఏడో ఏటనే అఘోరీగా మారానని చెప్పుకుంటున్నది. కాశీ నుండి ఇటీవల ముత్యా లమ్మ గుడి అలజడి జరుగుతున్న సందర్భంలోనే తెలంగాణ వీధుల్లోకి వచ్చింది. భయంకరంగా జడలు కట్టిన జుట్టుతో, ఒంటినిండా బూడిద పూసుకుని, దిగంబరంగా, కపాలాన్ని పట్టుకుని వీధులగుండా ఇష్టా రాజ్యాంగా తిరుగుతోంది. తాను నాగసాధు అఘోరీనని, శివవిష్ణు, బ్రహ్మానామం కల కాళీ ఉపాసకురాలుననీ ప్రకటిస్తోంది. అంతేకాదు, లోక కల్యాణం కోసం, సనాతధర్మ పరిరక్షణ కోసం, మరీ ముఖ్యంగా హిందూ ధర్మరక్షణ కోసం వచ్చానని చెప్పుకుంటోంది. హిందూ మతంలోగానీ, ధర్మంలోగానీ అఘోరీల అవతారాలున్నాయా? కపాలాలు పట్టుకుని దిగంబరంగా తిరగటాన్ని మన చట్టాలు, పోలీసు వ్యవస్థ ఎందుకు ఉపేక్షిస్తున్నట్టు! నేను తెలంగాణకు వచ్చాక కూడా శ్మశానవాటికలో శవాలను తిన్నానని చెబుతుంటే ఎవ్వరూ ఒక్క ప్రశ్నా సంధించరు! ఏ చట్టమూ వీరికి వర్తించదా? దయ్యాలున్నాయని, క్షుద్ర శక్తులున్నాయని, తాంత్రికశక్తుల తోనే మేము అన్నీ తెలుసుకోగలమనీ, లక్షలాది మందిని అఘోరులుగా మార్చటమే మాపని అని బహిరంగంగా ప్రకటిస్తూ తిరుగుతున్న ఈ నగ అఘోరీ తెలంగాణ నేలపైన మూఢత్వాన్ని నింపుతుంటే దానికి మీడియా కూడా ప్రచారాన్ని కలిగించడం మన దౌర్భాగ్యంగా భావించాలి. పోలీసులు ఏమి చేస్తున్నట్టు!హిందూమతమూ దీనికి అనుమతిస్తే, సమ్మతిస్తే, ఇక అనాగరికులంగా మిగలక తప్పదు. శివం, శవం ఒకటిగానే భావించే ఈ అఘోరీలు ప్రేమకు, ద్వేషానికీ అతీతులని చెబుతారు, కామక్రోధాలను దహనం చేసి శివతత్వాన్ని ప్రచారం చేస్తారని, ప్రకృతితత్వాన్ని బోధిస్తారని చెబుతుంటారు. నిరా డంబరంగా జీవిస్తారని అంటారు. కానీ మన అఘోరీకి విలాస వంతమైన కారు ప్రయాణం. అందులో ఎముకలు, పుర్రెలు. అంతేకాదు ఐఫోను సౌకర్యం, కెన్లే నీరు, సదుపాయాలను సమకూర్చే శిష్యగణం, సకల భోగాలు. కాశీ, ఉజ్జయిని మొదలైన ప్రాం తాలలో, హిమాల యాల్లో కుంభమేళాలు, పుష్కరాలు జరిగే సందర్భాలలో, శ్మశానాల వద్ద కనపడే అఘోరీలు, ఇప్పుడు జన జీవనంలోకి, ప్రచారాల కోసమూ వస్తున్నారు. నోటికి వచ్చినట్టు మట్లాడుతున్నాడు. ఇదొక మానసిక రుగ్మత. మానవాతీత శక్తులను, సాధన, తపస్సుతో సాధించవచ్చనే మూఢ విశ్వాసం. మూర?విశ్వాసం జీవితలక్ష్య సాధనలో ఓడిపోయినవారు, అనేక ఒత్తిడులను భరించలేని, ఎదుర్కోలేని బలహీన మనస్కులు, అజ్ఞానం కొట్టుమిట్టాడే మూఢుల సమూహం ఇది. జీవితపు కర్తవ్యాల నుండి పారిపోయిన పిరికివారి చేష్టలివి. అయినా ఇప్పటికీ మన జనం వారికి అతీత శక్తులు న్నాయని, దైవ సమానులనీ దండాలు పెట్టడం చూస్తే, సాంస్కృ తికంగా ఎంత వెనకబడి ఉన్నామో అర్థమవుతుంది. అందుకే, 'ఎప్పుడైతే ఒక మనిషి భ్రాంతికి గురయ్యాడో అతన్ని పిచ్చివాడు అని అంటారు. అయితే అదే భ్రాంతికి అనేకమంది గురయితే, అదే మతం అవుతుంది' అని ప్రసిద్ధ జీవశాస్త్రవేత్త రిచర్డ్ డాకిన్స్ అంటారు.